మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | శుక్రవారం | 03.04.2026 | సంపుటి : 01 | సంచిక : 87 | పేజీలు : 08 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | FRIDAY | 03.04.2026 | Volume : 01 | Issue : 87 | Pages : 08 | Cost : 2/- |


విలేకరులు కావలెను
హైదరాబాద్ కేంద్రంగా దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాల వారిగా, మండలాల వారిగా విలేకరులు కావలెను.
(అనుభవం గల వారికి ప్రాధాన్యత)
ప్రజావాణి
Ph:9440032006

## విభజన హామీలన్నీ అమలు
# చేయాల్సిందే

- ఇప్పటివరకు హామీలు ఎందుకు నెరవేర్చలేదో చెప్పాలి
- అమలు చేయనందుకు పరిహారం ఇవ్వాలి
- నిర్ణీత కాలపరిమితితో, పారదర్శక విధానంలో అమలు చేయాలి
- 12 ఏళ్ల తర్వాత ఆస్తుల పంపకం పూర్తికాలేదు
- తెలంగాణ అనుమతి లేకుండానే కొన్ని మండలాలను ఏపీలో కలిపారు
- విలీనం చేసేటప్పుడు కనీసం చర్చ కూడా జరగలేదు
- తల్లిని చంపి బిడ్డను బతికించారని మోడీ అనేకసార్లు అన్నారు
- ఏపీ విభజన బిల్లును ఏపీ పునర్నిర్మాణ బిల్లుగా చేయొద్దు
- 12 ఏళ్లుగా తెలంగాణకు కేంద్రం ఎలాంటి సహాయం చేయట్లేదు
- కేంద్రం సహకరించకున్నా తెలంగాణ అభివృద్ధి చెందుతోంది
- రాజ్యసభలో గళమెత్తిన తెలంగాణ ఎంపీలు
- సురేశ్‌రెడ్డి, కిషన్‌రెడ్డి మధ్య వాగ్వాదం..



**హైదరాబాద్ :** రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చ సమయంలో తెలంగాణ ఎంపీలు గళమెత్తారు. 12 ఏళ్లు అవుతున్నా విభజన హామీలను ఇంకా అమలు చేయలేదని వారు వాపోయారు. ఏపీకి ఇస్తున్న ప్రాధాన్యత తెలంగాణకు దక్కడం లేదని వారు కేంద్రంపై మండిపడ్డారు. విభజన సమయంలో ఇచ్చిన హామీల్లో అమలుకాని వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. విభజన సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి గుర్తు చేశారు. విభజన హామీలన్నీ అమలు చేయాల్సిందేనని, ఇప్పటివరకు హామీలు ఎందుకు నెరవేర్చలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయనందుకు పరిహారం ఇవ్వాలని, 12 ఏళ్ల తర్వాత ఆస్తుల పంపకం పూర్తికాలేదని తెలిపారు. ఆస్తుల పంపకంపై రెండు రాష్ట్రాలు సంతృప్తిగా లేవని రేణుకా చౌదరి తెలిపారు. ఏపీ, తెలంగాణ ప్రజలు కవలపిల్లల వంటివారని, కలిసే ముందుకు సాగక తప్పదని అన్నారు. తెలంగాణకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆరోపించారు. బీజేపీతో సఖ్యత వల్ల ఏపీ కొంతవరకు సాధించుకుంటోందని, నాలుగైదు గ్రామాలు ఏ రాష్ట్రానికీ చెందకుండా పోయాయని గుర్తు మిగతా 2లో...



## 16 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

- నియోజకవర్గ పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల చట్టసవరణ బిల్లుపై చర్చ

**హైదరాబాద్ :** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఈ నెల 16 నుంచి 18 వరకు జరగనున్నాయి. నియోజకవర్గాల పునర్వి భజన బిల్లు, మహిళా రిజర్వేషన్ల చట్ట సవరణ బిల్లు ఆమోదం కోసం ఈ ప్రత్యేక సమావేశాలు నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నా హాలు చేస్తోంది. గురువారంతో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగియాల్సి ఉంది. ఐతే సభలను నిరవధికంగా మిగతా 2లో...

## గ్రూప్-1 నియామకాల్లో జోక్యానికి
# 'సుప్రీం' నిరాకరణ

- హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోబోమని స్పష్టం
- గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌ను డిస్మిస్ చేసిన జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం



**హైదరాబాద్:** ఇటీవల టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 ఉద్యోగ నియామకాల్లో జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోబోమని స్పష్టం చేసింది. ఈ మేరకు గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం డిస్మిస్ చేసింది. గ్రూప్-1 పరీక్షల్లో అవకతవకలు జరిగాయంటూ పలువురు అభ్యర్థులు ఇంతకుముందు హైకోర్టును మిగతా 2లో...



## ఫ్యూచర్ సిటీ కార్యాలయం త్వరగా పూర్తి చేయండి..

- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం
- ఫ్యూచర్ సిటీ కార్యాలయం, స్కిల్ యూనివర్సిటీ భవనాల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

వివరాలు 2లో

## చేనేత కార్మికుల జీవితాలను
# అంధకారంలోకి నెట్టేసే కుట్రలు

- యూనిఫామ్‌ల ఆర్డర్‌ను ఏకపక్షంగా రద్దు చేశారు
- విద్యాశాఖ ఈ ఆర్డర్లపై వేలాది మంది చేనేత కార్మికులు ఉపాధి పొందుతున్నారు
- ప్రైవేట్ వ్యక్తులకు ఈ ఆర్డర్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్ :** రేవంత్‌రెడ్డి సర్కార్ చేనేత కార్మికుల జీవితాలను అంధకా రంలోకి నెట్టేసే కుట్రలు చేస్తున్నదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఒక ప్రకటనలో మండిపడ్డారు. సీఎం పర్యవేక్షణలో ఉన్న విద్యాశాఖ ఆధ్వర్యంలోని యూనిఫామ్‌ల ఆర్డర్‌ను ఏకపక్షంగా రద్దు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆర్డర్లపై ఆధారపడిన చేనేత కార్మికుల పొట్ట కొట్టే దుర్మార్గం చేస్తున్నారని విమర్శించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏటా సుమారు రూ.105 కోట్ల విలువైన యూనిఫామ్‌ల ఆర్డర్‌ను రాష్ట్రంలోని 393 చేనేత సహకార సంఘాలకు ఇస్తుంటారని.. దీని ద్వారా సహకార సంఘాల్లోని వేలాది మంది చేనేత కార్మికులు ఉపాధి మిగతా 2లో...

## బెంగాల్‌లో 'బైబై మమత' అనే స్వరం వినిపిస్తోంది

- రాష్ట్రంలో 15 రోజులు ఉండి ప్రచారం నిర్వహిస్తా
- త్వరలో జరగబోయే ఎన్నికలు బెంగాల్ భవిష్యత్తును నిర్ణయిస్తాయి
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా



**హైదరాబాద్ :** బెంగాల్‌లో ప్రతి మూలలో 'బైబై మమత' అనే స్వరం వినిపిస్తోందని, ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వం మారడం ఖాయమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నియోజకవర్గమైన భవానీపూర్‌లో గురువారం ఏర్పాటు చేసిన సభలో షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికలకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రాముఖ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తాను రాష్ట్రంలో 15 రోజులు ఉండి ప్రచారం నిర్వహిస్తానని అమిత్ షా ప్రకటించారు. అలాగే ప్రజలతో మరిన్ని సమావేశాలు మిగతా 2లో...



## తెలంగాణకు తీరని ద్రోహం చేస్తున్న కిషన్ రెడ్డి

చరిత్ర వక్రీకరణలతో తన లోపలి వికృతత్వాన్ని బయట పెట్టుకున్నాడు
తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయక వెన్నుచూపి పారిపోయాడు
నేడు పార్లమెంట్ సాక్షిగా మరోసారి ద్రోహానికి పాల్పడ్డాడు
ఏడు మండలాలను ఏపీకి అప్పగించాలనేది విభజన చట్టంలో ఉందనడం చారిత్రక అవాస్తవం

వివరాలు 2లో



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
# సమర్థుడు

- ఒకవైపు అప్పులు తీరుస్తూ.. ఎన్నికల హామీలను అమలు చేస్తున్నాడు
- అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం
- దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్న బియ్యాన్ని ఇస్తున్నారు
- పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుంది
- శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**హైదరాబాద్ :** అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం మోమిన్ పేట్ మండలం బూర్గుపల్లి, అమ్రాది కలాన్ గ్రామ సభలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు గ్రామాలలోని ప్రజలకు అందాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో గ్రామ సభలను ఏర్పాటు చేస్తున్నదన్నారు. అదేవిధంగా ప్రభుత్వం మీకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను, పథకాలను ప్రజలకు వివరించడంతో పాటుగా అవసరాలను తెలుసుకుని పరిష్కరించేందుకు అధికారులు స్వయంగా గ్రామాలకు వస్తున్నారని ఆయన అన్నారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మీ పథకంలో మా అక్కా చెల్లెల్లకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తున్నని, ఇప్పటి వరకు మహిళలు పదివేల కోట్ల రూపాయల ప్రయాణాలు చేశారు. 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి పథకంలో పేదల ఇళ్లకు ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పది లక్షలకు పెంపు కల్పించడం జరిగిందన్నారు. ఇక ఈ ఏడాది నుంచి రాష్ట్రంలోని కుటుంబాలన్నింటికి భరోసా ఉండాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ కుటుంబ మిగతా 2లో...

## ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి
# విద్యా కల్పనే లక్ష్యం

- ప్రభుత్వం విద్యకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తుంది..
- ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు
- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు తీసుకున్న నిర్ణయాలను ప్రణాళిక ప్రకారం అమలు చేస్తాం
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి:** రాష్ట్రంలో నడుస్తున్న ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించే విధంగా ప్రభు త్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలు కార్యక్రమంలో భాగంగా ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో మంత్రి గురువారం పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేరెళ్ల గ్రామానికి వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ. 134.90 కోట్ల ప్రభుత్వం అందించిందని మంత్రి తెలిపారు. రైతు బీమా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి, గ్యాస్ సబ్సిడీ చేయూత పెన్షన్, కళ్యాణ లక్ష్మి, ఇందిరా మహిళా శక్తి, వడ్డీ లేని రుణాలు కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలను ప్రభుత్వం ప్రజలకు అందజేస్తుందని మంత్రి వివరించారు. కొత్తగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామని , ఇందులో భాగంగానే ఉదయం టిఫిన్ సౌకర్యం కల్పి స్తున్నామని మంత్రి వివరించారు. మిగతా 2లో...

## భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- ప్రతి రైతుకు భూభారతి భరోసా లాంటిది
- ప్రతి రైతుకు భద్రత కల్పించేలా భూభారతిని అమల్లోకి తెచ్చాం
- ప్రతి మనిషికి ఆధార్ నెంబర్ లాగా భూమి కలిగిన ప్రతి రైతుకు భూధార్ నెంబర్ కేటాయిస్తాం
- ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజాప్రభుత్వమిది
- సమీకృత భూభారతి పైలట్ ప్రాజెక్టు ప్రారంభించిన మంత్రి పొంగులేటి



వివరాలు 2లో

గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిని ప్రతి రైతుకు ఇచ్చిన హామీ మేరకు బంగాళాఖాతంలో కలిపామని, ప్రతి రైతుకు భద్రత కల్పించేలా భూభారతిని అమల్లోకి తెచ్చామని, అందులో భాగంగా రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలంలో సమీకృత భూభారతి పైలట్ ప్రాజెక్టు ఎన్నికైందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మిగతా 2లో...

## నమ్మకానికి, మానవత్వానికి భారత్ నిలయం
వివరాలు 10లో

(మొదటి పేజీ తరువాయి)

# 16 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

వాయిదా వేయకుండా ప్రత్యేక సమావేశాలను నిర్వహించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. లోక్ సభ స్థానాలను 543 నుంచి 816కు పెంచి, అందులో 273 స్థానాలు మహిళలకు రిజర్వు చేసే విధంగా బిల్లులో మార్పులు చేయనున్నట్లు సమాచారం. దీనిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా గత వారం ఎన్డీయే భాగస్వామ్య పక్షాలతోపాటు కాంగ్రెసేతర విపక్ష నేతలతోనూ చర్చించారు. అయితే లోక్ సభ స్థానాల పెంపు విషయంపై ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ తో పాటు తృణముల్ కాంగ్రెస్ తో కేంద్రం మాట్లాడాల్సి ఉంది.

## చేనేత కార్మికుల జీవితాలను అంధకారంలోకి నెట్టేసే కుట్రలు

పొందుతున్నారని గుర్తుచేశారు. సంక్షేమ శాఖలు, ఇతర డిపార్ట్మెంట్లకు సంబంధించిన రూ.200 కోట్ల విలువైన దుప్పట్లు, ఇతర దుస్తుల పంపిణీకి సంబంధించిన ఆర్డర్‌ను సైతం టెస్కోకు ఇప్పటికీ ఇవ్వకపోవడం కార్మికులను సంక్షోభంలోకి నెట్టివేయడమేనని పేర్కొన్నారు. గడువు ముగిసినప్పటికీ టెస్కోకు ఆర్డర్లు ఇవ్వకుండా ఆ సంస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు కావాల్సిన ప్రైవేట్ వ్యక్తులకు ఈ ఆర్డర్లను ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. చేనేత కార్మికులకు అన్యాయం చేసే ఈ చర్యను వెంటనే ఉపసంహరించుకోవాలని.. లేదంటే కార్మికులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

## ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్యా కల్పనే లక్ష్యం

**ప్రభుత్వం విద్యకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తుంది..** ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తు, కుటుంబ పెద్ద ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల పాలు కాకుండా ఇందిరమ్మ జీవిత ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశ పెడుతున్నట్లు మంత్రి వివరించారు. ప్రభుత్వం విద్యకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా నేరెళ్ల గ్రామంలో రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేస్తున్నామన్నారు. పేద ప్రజలు తమ పిల్లలకు ప్రైవేటు విద్యను అందించలేని స్థితిలో ఉన్నారని వారికి నాణ్యమైన ప్రభుత్వ విద్యను అందించాలనేది ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం అని మంత్రి అడ్లూరి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం అనేక నిధులు కేటాయిస్తుందని గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి నాణ్యమైన ఉచిత విద్యను పొందాలని మంత్రి పిలుపునిచ్చారు. నేరెళ్ల గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు తీసుకున్న నిర్ణయాలను ప్రణాళిక ప్రకారం అమలు చేస్తామని మంత్రి తెలిపారు.

## బెంగాల్‌లో 'బైబై మమత' అనే స్వరం వినిపిస్తోంది

నిర్వహిస్తానని షా పేర్కొన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికలు బెంగాల్ భవిష్యత్తును నిర్ణయిస్తాయని షా వ్యాఖ్యానించారు. అలాగే, భవానీపుర్ పోరును ప్రతిష్టాత్మకంగా మలుస్తూ షా వ్యాఖ్యలు చేశారు. భవానీపుర్ నియోజకవర్గంలో సీఎం మమతకు పోటీగా బీజేపీ నేత సువేందు అధికారి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. అందులో పాల్గొన్న అమిత్ షా ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఇక, బంగాల్? ప్రతిపక్ష నాయకుడు సువేందు అధికారి భవానీపుర్‌తో పాటు నందిగ్రామ్ నియోజకవర్గంలో కూడా పోటీ చేస్తున్నారు. గత ఎన్నికల్లో నందిగ్రామ్‌లో మమతాను ఓడించారు. అయితే, సువేందుతో పాటు మరికొంతమంది నామినేషన్? దాఖలు చేశారు. బీజేపీకి చెందిన స్వపన్ దాస్ గుప్తా, శత్రుంజ ఘోశ్?, సంతోశ్? పాఠక్ కూడా తమ తమ స్థానాల నుంచి నామినేషన్లు దాఖలు చేశారు. దిలా ఉండగా, 2021లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘన విజయం సాధించి 213 సీట్లు గెలుచుకుంది. బీజేపీ 77 సీట్లతో రెండో స్థానంలో నిలిచింది. అనంతరం భవానీపుర్ ఉపఎన్నికలో మమతా బెనర్జీ విజయం సాధించి తిరిగి అసెంబ్లీలోకి వచ్చారు. అయితే, ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి భవానీపుర్ ప్రధాన ఆకర్షణగా మారింది. మమతా వర్సెస్? సువేందు అధికారి పోరు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు తిప్పే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు, ఎన్నికల సమయం దగ్గరపడుతున్న కొద్దీ గెలుపే లక్ష్యంగా అధికార, విపక్షాలు ప్రచారాలు జోరుగా సాగిస్తున్నాయి. ఒకరిపై ఒకరు మాటల యుద్ధంతో విరుచుకుపడుతున్నారు. ఈ క్రమంలో తృణమూల్ కాంగ్రెస్ బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. బీజేపీ ఎన్నికల సంఘాన్ని ప్రభావితం చేస్తోందని, అధికారులను అన్యాయంగా బదిలీ చేస్తోందని ఆరోపిస్తోంది. దీనికి ప్రతిగా బీజేపీ, రాష్ట్ర ప్రభుత్వం అక్రమ వలసలను ప్రోత్సహిస్తోందని విమర్శిస్తోంది.కాగా, బంగాల్‌లో మొత్తం 294 అసెంబ్లీ స్థానాలకు రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 23, 29 తేదీల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. అలాగే, మే 4న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాన పార్టీల మధ్య మాటల యుద్ధం మరింత తీవ్రతరం అవుతోంది. ప్రచార ర్యాలీలు, రోడ్‌షోలు, ఆరోపణలు, ప్రతిఆరోపణలతో బంగాల్? రాజకీయాలు వేడెక్కుతున్నాయి. అయితే, ఈసారి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి తీర్పు ఇస్తారో అన్నది ఆసక్తిగా మారింది.

## గ్రూప్-1 నియామకాల్లో జోక్యానికి 'సుప్రీం' నిరాకరణ

ఆశ్రయించారు. మూల్యాంకనంలో తప్పులున్నాయని, నోటిఫికేషన్ రద్దు చేసి.. మళ్లీ పరీక్షలు నిర్వహించాలని కోరారు.విచారణ చేపట్టిన హైకోర్టు డివిజన్ బెంచ్.. గ్రూప్-1 పరీక్షలో అక్రమాలు కనిపించలేదని తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తమ వాదనలు పరిగణనలోకి తీసుకోకుండానే హైకోర్టు తీర్పునిచ్చిందని కోర్టుకు వివరించారు. మూడుసార్లు మూల్యాంకనం జరిగిందని టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అక్రమాలకు తావులేకుండా నియామక ప్రక్రియ చేపట్టినట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయస్థానం పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

# తెలంగాణకు తీరని ద్రోహం చేస్తున్న కిషన్ రెడ్డి

**తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయక వెన్నుచూపి పారిపోయాడు**
**నేడు పార్లమెంట్ సాక్షిగా మరోసారి ద్రోహానికి పాల్పడ్డాడు**
**ఏడు మండలాలను ఏపీకి అప్పగించాలనేది విభజన చట్టంలో ఉందనడం చారిత్రక అవాస్తవం**

కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత, మాజీమంత్రి హరీష్ రావు సీరియస్ కామెంట్స్ చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 'గురువారం రాజ్యసభలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పచ్చి అబద్దాలతో, చరిత్ర వక్రీకరణలతో తన లోపలి వికృతత్వాన్ని బయట పెట్టుకున్నాడు. తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయక వెన్నుచూపి పారిపోయిన కిషన్ రెడ్డి నేడు పార్లమెంట్ సాక్షిగా మరోసారి ద్రోహానికి పాల్పడ్డాడు. ఏడు మండలాలను ఏపీకి అప్పగించాలనేది విభజన చట్టంలో ఉందని కిషన్ రెడ్డి పేర్కొనడం చారిత్రక అవాస్తవమే కాదు.. తెలంగాణకు చేస్తున్న తీరని ద్రోహం. విభజన చట్టానికి సవరణ తెచ్చి ఆర్డినెన్స్ ద్వారా ఏడు మండలాలను ఏపీకి కట్టబెట్టింది ముమ్మాటికి బీజేపీ ప్రభుత్వమే. ఈ పాపంలో కిషన్ రెడ్డికి కూడా పాత్ర ఉంది. ఆనాడు ముఖ్యమంత్రిగా కేసీఆర్.. తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చి మీరు చేసిన ద్రోహాన్ని ఎండగట్టిన విషయాన్ని మర్చిపోయి నేడు ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంట అన్నట్లు చరిత్రను వక్రీకరిస్తున్నారు. మీరు పార్లమెంట్ సాక్షిగా చరిత్ర వక్రీకరణకు పాల్పడి తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించారు. ఇది మీ కుట్రకు నిదర్శనం. కాళేశ్వరంపై రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్నే నేడు కిషన్ రెడ్డి పార్లమెంట్‌లో చేయడం కాంగ్రెస్, బీజేపీ చీకటి పొత్తుకు సాక్ష్యం. ప్రపంచంలోనే అతి పెద్ద బహుళ దశల ఎత్తిపోతల ప్రాజెక్టుగా కాళేశ్వరం నిర్మించడం అబద్ధమా?. 148 మీటర్ల దిగువ ప్రాంతం నుంచి 618 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తిపోయడం అబద్ధమా?. ఈరోజు, ఈ నిమిషానికి మండుటెండల్లో సైతం కాళేశ్వరం ప్రాజెక్ట్ కాల్వల ద్వారా జలాలు రైతుల పొలాలకు చేరుతుండటం అబద్ధమా? ఏది అబద్ధం కిషన్ రెడ్డి?. పంట పొలాల్లో పారుతున్న కాళేశ్వరం జలాలను చూపించేందుకు నేను సిద్ధం వచ్చేందుకు మీకు దమ్ముందా?. మీరు కేబినెట్ మంత్రిగా ఉండి.. ఏ ప్రభుత్వం అయినా ప్రజా ధనంతోనే నిర్మాణాలు చేస్తుందన్న ఇంగితం మరిచి కేసీఆర్ జేబులోంచి డబ్బు ఖర్చు పెట్టారా అని అడగడం మీ అవివేకానికి, అతి తెలివికి నిదర్శనం.

## విభజన హామీలన్నీ అమలు

# చేయాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

ఆవేదన వ్యక్తం చేశారు. నిర్ణీత కాలపరిమితితో విభజన హామీలు అమలు చేయాలని, పారదర్శక విధానంలో విభజన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రూ.1.47 లక్షల కోట్ల విభజన ఆస్తుల పంపకాలు పూర్తికాలేదని తెలిపారు. రెండు రాష్ట్రాలతో కేంద్రం ఆటలాడుతోందని, విభజన హామీలు అమలు చేయనందున 2 రాష్ట్రాల్లో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. కేసీఆర్ చేసిన ఎంతో పోరాటం వల్ల తెలంగాణ సాకారమైందని బీఆర్ఎస్ ఎంపీ సురేశ్‌రెడ్డి అన్నారు. ప్రాంతాలుగా వేరవుదామని, అన్నదమ్ముల్లా కలిసుందాం అని కేసీఆర్ అన్నారని గుర్తు చేశారు. తెలంగాణ అనుమతి లేకుండానే కొన్ని మండలాలను ఏపీలో కలిపారని, తెలంగాణ మండలాలను ఏపీలో విలీనం చేసేటప్పుడు కనీసం చర్చ కూడా జరగలేదని ఆరోపించారు. తల్లిని చంపి బిడ్డను బతికించారని మోడీ అనేకసార్లు అన్నారని, ఏపీ విభజన బిల్లును ఏపీ పునర్నిర్మాణ బిల్లుగా చేయొద్దని డిమాండ్ చేశారు. 12 ఏళ్లుగా తెలంగాణకు కేంద్రం ఎలాంటి సహాయం చేయట్లేదని విమర్శించారు. కేంద్రం సహకరించకున్నా తెలంగాణ అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఇవాళ దేశంలోనే అత్యధికంగా వరి



పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని గుర్తు చేశారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు కూడా హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**సురేశ్‌రెడ్డి, కిషన్‌రెడ్డి మధ్య వాగ్వాదం..**

రాజ్యసభలో కాళేశ్వరం అంశంపై సురేశ్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మధ్య వాగ్వాదం జరిగింది. సీఆర్ పాటిల్ వ్యాఖ్యలపై సురేశ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు.సీఆర్‌పాటిల్ తన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం గురించి కేంద్రమంత్రి ఏకపక్షంగా వ్యాఖ్యలు చేశారని సురేశ్‌రెడ్డి తెలిపారు. రూ.లక్ష కోట్లు నదిలో కొట్టుకుపోయాయని కేంద్రమంత్రి మాట్లాడారని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే కేవలం ఒక్క డ్యామ్ మాత్రమే కాదని, ఒక్క డ్యామ్‌లో రెండు పిల్లర్లు మాత్రమే కుంగితే మొత్తం ప్రాజెక్టు వృథా అన్నట్లుగా మాట్లాడారని అన్నారు. తెలంగాణతో పాటు ఏపీ కూడా అభివృద్ధి చెందాలని తాము కోరుకుంటున్నామని తెలిపారు. హైదరాబాద్ నగరం ఏపీ వాళ్లతో పాటు ఎంతోమందికి గమ్యస్థానంగా ఉందని పేర్కొన్నారు.సురేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. మేడిగడ్డ ప్రాజెక్టు పనికిరాకుండా పోయిందని నిపుణుల కమిటీ చెప్పిందని, కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ కుటుంబం ఒక ఏటీఎంగా వాడుకున్నదని విమర్శించారు. కనీసం ఇంజినీర్లను కూడా అడగకుండా కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని ఆరోపించారు. లక్ష కోట్ల ప్రజాధనాన్ని కేసీఆర్ ఇష్టమొచ్చినట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. కేసీఆర్‌ను జైల్లో పెడతానన్న రేవంత్‌రెడ్డి

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థుడు

(మొదటి పేజీ తరువాయి)

జీవిత బీమా పథకాన్ని ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. బడికి వెళ్ళే పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని, ఆకలితో ఉండొద్దనే ఉద్యేశంతో ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఉదయం పూట అల్పాహారం పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు అదేవిధంగా ఇంటర్ మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థుడు కాబట్టి గత ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చుతూ మరోవైపు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూడా అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇప్పటికే రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్న బియ్యాన్ని ఇవ్వడం జరుగుతుందని, పదేళ్ల తర్వాత రేషన్ కార్డులు ఇచ్చామని అదేవిధంగా పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. సొంత స్థలం లేకపోతే స్థలం ఇచ్చి ఇళ్ళు



మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. డెబ్బై వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీతో పాటు ప్రైవేటు రంగంలో 15 లక్షల ఉద్యోగాలు కల్పించడం జరిగిందని స్పీకర్ తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు లేకపోతే మన ప్రభుత్వంలో తులం బంగారం వచ్చేది, మా అక్కా చెల్లెల్లకు నెలకు 2,500 రూపాయలు వచ్చేవి, పెన్షన్లు పెరిగేవనీ ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల నాటికి మహిళలకు ఇచ్చిన హామీ మేరకు 2500 రూపాయలు ఇయ్యకపోతే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగనని త్వరలోనే కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ళలో ఒక్క రోడ్డు వేయలేదు, నేను ఇప్పటికే 600 కోట్లతో రోడ్లు వేయించానని ప్రతి గ్రామంలో 50 లక్షలతో సిసి రోడ్లు వేయించడం జరిగిందని ఆయన తెలిపారు. మన ప్రాంతానికి నీళ్ళు రాకుండా గత ప్రభుత్వ పెద్దలు అడ్డు పడి ప్రాణహిత-చేవెళ్ల, పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతలను ఆపారని ఆయన అన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి ద్వారా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి మన ప్రాంతానికి సాగునీరు అందిస్తామని ఆయన తెలిపారు. ఎండాకాలంలో గ్రామాలలో నీటి ఎద్దడి సమస్యలు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలో శ్మశానవాటికకు వెళ్లడానికి రోడ్డు అడిగారు, వెంటనే మంజూరు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు, మిగిలిన సమయంలో పార్టీలకు అతీతంగా అందరిని కలుపుకుని గ్రామ అభివృద్ధికి పనిచేయాలని ఆయన సూచించారు. కోట్ పల్లి మండలం మోత్కుపల్లి గ్రామానికి ఉత్తమ గ్రామంగా జాతీయ అవార్డుతో పాటు యాబై లక్షల నగదు బహుమతి పొందడం జరిగిందని ఆయన తెలిపారు. మోత్కుపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని అన్ని గ్రామాలు కూడా అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- ప్రతి రైతుకు భూభారతి భరోసా లాంటిది
- ప్రతి రైతుకు భద్రత కల్పించేలా భూభారతిని అమల్లోకి తెచ్చాం
- ప్రతి మనిషికి ఆధార్ నెంబర్ లాగా భూమి కలిగిన ప్రతి రైతుకు భూధార్ నెంబర్ కేటాయిస్తాం
- ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజాప్రభుత్వమిది
- సమీకృత భూభారతి పైలట్ ప్రాజెక్టు ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**ఆమనగల్లు:** గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిని ప్రతి రైతుకు ఇచ్చిన హామీ మేరకు బంగాళాఖాతంలో కలిపామని, ప్రతి రైతుకు భద్రత కల్పించేలా భూభారతిని అమల్లోకి తెచ్చామని, అందులో భాగంగా రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలంలో సమీకృత భూభారతి పైలట్ ప్రాజెక్టు ఎన్నికైందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ఆమనగల్లు మున్సిపాలిటీ విటాయిపల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి సమీకృత భూభారతి పోర్టల్ ను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈరోజు ప్రతి



గ్రామంలో గ్రామ సభలను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి మనిషికి ఆధార్ నెంబర్ లాగా భూమి కలిగిన ప్రతి రైతుకు సర్వేనెంబర్ కు భూధార్ నెంబర్ కేటాయిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెవెన్యూ శాఖను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేశామన్నారు. 10572 గ్రామాలకు విఆర్ఏలను నియమించినట్లు, సర్వే వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని లక్ష్యంతో 2 దశల్లో సుమారు 6000 లైసెన్సుడు సర్వేయర్ లను నియమించినట్లు తెలిపారు. భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్ జరిగే సమయంలోనే ఆ సర్వే నెంబర్ కు సంబంధించిన సరిహద్దులు ఉంటాయని, ప్రతి రైతుకు భూభారతి భరోసా లాంటిది అన్నారు.

**మరో 3500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించండి..**

కల్వకుర్తి నియోజకవర్గానికి గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి 3500 ఇందిరమ్మ ఇల్లు కేటాయించారని, 80% మొదటి దశ ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలు పూర్తయ్యాయని, నియోజకవర్గానికి మరో 3500 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని ఎమ్మెల్యే నారాయణరెడ్డి మంత్రిని కోరారు. అదేవిధంగా ఆమనగల్లు పట్టణ కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ సెక్రటరీ లోకేష్, జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి, విద్యాశాఖ అధికారి సుసింధర్ రావు, ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యాట గీత, మున్సిపాలిటీ చైర్మన్ పత్య నాయక్, తహసీల్దార్ ఖాద్రి, మున్సిపాలిటీ కమిషనర్ శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, యాట నర్సింహా, బిచ్య నాయక్, జగన్ తదితరులు పాల్గొన్నారు.



# ఫ్యూచర్ సిటీ కార్యాలయం త్వరగా పూర్తి చేయండి..

## అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

ఫ్యూచర్ సిటీ కార్యాలయం, స్కిల్ యూనివర్సిటీ భవనాల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. గురువారం ఫ్యూచర్ సిటీలో నిర్మాణాల పురోగతిని ఆయన పరిశీలించారు. ఫ్యూచర్ సిటీ కార్యాలయం, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. కాగా రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేట్‌లో 20 ఎకరాల్లో రు.19 కోట్లతో భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సిడిఏ) కార్యాలయానికి గతేడాది సెప్టెంబర్?లో సీఎం రేవంత్ రెడ్డి పునాది రాయి వేశారు. అయితే ఇవాళ కేరళం పర్యటన ముగించుకుని వచ్చిన ముఖ్యమంత్రి అనంతరం ఫ్యూచర్ సిటీ నిర్మాణాలను పరిశీలించారు.

# అడవిదేవులపల్లి గ్రామపంచాయతీ నందు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో

- ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్సీ మరియు ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ కేతవత్ శంకర్ నాయక్





**ప్రజా వాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఏప్రిల్ 02** ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల ఈ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రతిఒక్కరు విజయవంతం చేయాలని ప్రభుత్వం ఆదేశించిన ప్రణాళిక ప్రకారం అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్న పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించడం జరిగింది. అదేవిధంగా అడవిదేవులపల్లి మండలం నుండి ఆంధ్ర వెళ్ళడానికి బ్రిడ్జి ఏర్పాటు కు కృషి చేస్తాం అని అన్నారు నూతన ఇశీదిరమ్మ ఇల్లు లు మంజూరు కొరకు కృషి చేస్తామన్నారు రానున్న రోజుల్లో అడవిదేవులపల్లి మండలానికి ఎంపీ ఎమ్మెల్యే ల సహకారం తో నూతన సైనిక్ స్కూల్ ఎమ్మార్ో ఆఫీస్ ఎంపీడీఓ ఆఫీస్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో దున్నపోతుల గండి లిఫ్ట్ పనులు త్వరగా పూర్తి చేసేలా కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో అడవిదేవులపల్లి వీ=హా రాగ్య నాయక్ ఎస్సై శేఖర్ సర్పంచ్ కూరాకుల చిన్న రామయ్య గ్రామపంచాయతీ కార్యదర్శి దుర్గయ్య మండల పార్టీ అధ్యక్షులు రామావత్ బాలు నాయక్ ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్స్, మెడికల్ సిబ్బంది అంగన్వాడీ సూపర్ వైజర్లు ఆశావర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయ పంటల సాగుతో రైతులకు మంచి ఆదాయం



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 2:**కృషి జ్ఞాన కేంద్రం (KVK), గడిపల్లి ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన రైతుల ఆర్థిక స్థితిగతులు మరియు కూరగాయల సాగులో ఆధునిక సాంకేతికతలను పరిచయం చేయడం లక్ష్యంగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ను కృషి జ్ఞాన కేంద్రం (KVK), గడిపల్లి ద్వారా నిర్వహించారు అని కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి సీనియర్ సైంటిస్ట్ మరియు హెడ్ ఇంచార్జి శ్రీ డీ. నరేష్ గారు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రైతులకు కూరగాయల సాగులో పాటించాల్సిన శాస్త్రీయ పద్ధతులు, నాణ్యమైన విత్తనాల ఎంపిక, నర్సరీ నిర్వహణ, సమగ్ర పోషక నిర్వహణ, నీటి నిర్వహణ, అలాగే సమగ్ర కీటక–వ్యాధి నిర్వహణ (ఐపీఎం) పద్ధతులపై విశదీకరించబడింది. అదనంగా పంట కోత తర్వాత చేపట్టాల్సిన జాగ్రత్తలు, గ్రేడింగ్, సార్టింగ్, ప్యాకింగ్, నిల్వ విధానాలు మరియు మార్కెటింగ్ వ్యూహాలపై కూడా రైతులకు అవగాహన కల్పించడం జరిగిందిదకార్యక్రమం భాగంగా రైతులు పండించిన కూరగాయలను నష్టాలు లేకుండా సురక్షితంగా నిల్వ చేసుకోవడం మరియు సులభంగా రవాణా చేసుకోవడం కోసం కూరగాయల ప్లాస్టిక్ క్రేట్స్‌ను పంపిణీ చేయడం జరిగింది. ఈ క్రేట్స్ వినియోగం ద్వారా పంట నాణ్యత కాపాడబడటమే కాకుండా, మార్కెట్‌లో మంచి ధరలు పొందే అవకాశం ఉంటుందని నిపుణులు సూచించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ ౘ హెడ్ ఇన్చార్జి శ్రీ డి. నరేష్ గారు మాట్లాడుతూ, జిల్లాలో కూరగాయల సాగు విస్తీర్ణం మరియు ఉత్పత్తి పెరుగుతున్న నేపథ్యంలో రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా దిగుబడి మరియు ఆదాయాన్ని మరింతగా పెంచుకోవచ్చని తెలిపారు. కేవీకే ద్వారా భవిష్యత్తులో యాక్షన్ ప్లాన్ ప్రకారం మరిన్ని శిక్షణ కార్యక్రమాలు, ఫీల్డ్ డెమోన్స్ట్రేషన్లు మరియు రైతులకు అవసరమైన సాంకేతిక సేవలు అందించబడతాయని పేర్కొన్నారు. ఉద్యాన శాస్త్రవేత్త శ్రీ సి. హెచ్. నరేష్ గారు మాట్లాడుతూ, కూరగాయలను సరైన విధంగా కోత కోయడం, శుభ్రపరచడం, గ్రేడింగ్ చేసి తగిన ప్యాకింగ్ మెటీరియల్ ఉపయోగించడం ద్వారా పంట నష్టాలను గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు. అలాగే రవాణా సమయంలో జాగ్రత్తలు పాటించడం ద్వారా కూరగాయల నాణ్యతను కాపాడుకోవచ్చని, దీని ద్వారా రైతులకు అధిక లాభాలు లభిస్తాయని తెలిపారు. అదనంగా పంటలలో వచ్చే ప్రధాన కీటకాలు మరియు వ్యాధుల నివారణ పద్ధతులపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాలనుండి 15 మంది రైతులు శిక్షణ ద్వారా పొందిన జ్ఞానాన్ని తమ పొలాల్లో అమలు చేసి అధిక దిగుబడులు మరియు ఆదాయం సాధిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కృషి జ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ఎ.కిరణ్, సిబ్బంది ఉపేందర్ మరియు రైతులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరిలో హనుమాన్ జయంతి ఉత్సవాలు...

- హనుమంతుడికి ఘనంగా మహా క్షీరాభిషేకం.
- శత్రు నివారణ విజయం ధైర్య సాహసాలను ప్రసాదించే మన్యుసూక్త హోమం.
- భక్తుల సమక్షంలో హనుమాన్ చాలీసా పారాయణం.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02:** భూలోక వైకుంఠంగా విరా జిల్లుతున్న స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల కోరికలను తీర్చే దైవస్వరూపు డైన శ్రీ కార్యసిద్ధి హనుమాన్ స్వామి విజయోత్సవం, మహోత్సవం , పుణ్య పర్వదినమైనహనుమాన్ జయంతిని పురస్కరించుకుని గురువారం రోజు అత్యంత వైభవంగా , ఆధ్యాత్మిక ఉత్సాహ భరిత వాతా వరణంలో నిర్వహించబడినది. ఈ పర్వ దినం సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా వేదఘోషలు , మంగళ వాయిద్యాల నినాదాలతో మార్మోగుతూ, భక్తి భావంతో నిండి పోయింది. శ్రీ ఆంజనేయ స్వామి వారి కృపాకటాక్షం కోసం అనేక మంది భక్తులు ఈ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ పర్వదిన్ని పురస్కరించుకొని ఉదయం 9 గంటలకు శ్రీ కార్యసిద్ధి హనుమాన్ స్వామి వారికి మహా క్షీరాభిషేకం వేద మంత్రోచ్చారణల మధ్య , పంచామృత సుగంధ ద్రవ్యాలతో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ దంపతుల స్వహస్తాలతో ఆలయ ప్రధాన అర్చకులు తిట్టకవి శ్రవణా చార్యుల దివ్యకరములచే విశిష్టంగా నిర్వహించబడినది. శత్రు నివారణ , విజయం , ధైర్య సాహసాలను ప్రసాదించే పవిత్ర మన్యుసూక్త హోమమును ఆలయ అర్చక స్వాముల ఆధ్వర్యంలో, వేదాగమ విధానానుసారం నిర్వహించబడినది.

సాయంత్రం 6 గంటలకు

భక్తుల సమక్షంలో హనుమాన్ చాలీసా పారాయణం గంభీరంగా , భక్తి పార వశ్యంతో నిర్వహించబడినది. అంతే కాక , నేడు ఆలయంలో ప్రత్యేక అలంకరణలు , పుష్ప శోభిత విగ్రహ దర్శనం , తీర్థప్రసాద విరణ ,నామ సంకీర్తనలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచినవి. ఈ మహోత్సవంలో పాల్గొన్న భక్తజనులు శ్రీ కార్యసిద్ధి హనుమాన్ స్వామి వారి అనుగ్రహంతో సర్వకార్యసిద్ధి , శాంతి , ఐశ్వర్యాలను పొందినట్లుగా భావించి భక్తి పరవశు లయ్యారు. ఆలయ ప్రాంగణం అంతటా గోవింద నామస్మరణలతో దివ్యమైన ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నదని ఆలయ వ్యవస్థాపక చర్మ కర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ విజయ యాత్ర...

- హనుమంతుడికి బ్రహ్మరథం..యువత భారీ బైక్ ర్యాలీ.
- గడప లోపలే కులం గడప దాటితే హిందువులం.
- ఆర్ వాయిస్ జర్నలిస్ట్ నవత.






**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02:** విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో గురువారం రోజు భువనగిరి పట్టణంలో వీర హనుమాన్ విజయ యాత్ర పెరుమాండ్ల హనుమాన్ దేవాలయం నుండి అంగరంగ వైభవంగా బయలుదేరి భువనగిరి పురవీధుల గుండా రామనామ స్మరణతో హనుమంతునీ జయ జయ కారలతో ముందుకు సాగింది. కార్యక్రమంలో ఆర్ వాయిస్ జర్నలిస్ట్ నవత ముఖ్య వక్తగా పాల్గొన్ని మాట్లాడుతూ గడప లోపలే కులం గడప దాటితే హిందువులం అనే నినాదంతో హిందువులు ఐకమత్యంగా ఉండి దేశ విచ్ఛిన్నకర శక్తులతో ధర్మ వ్యతిరేకులతో పోరాటం చేస్తూ శివాజీ వారసత్వాన్ని ఝాన్సీ లక్ష్మి వీరత్వాన్ని ముందుకు తీసుకువెళ్లాలని యువతకు ఆమె పిలుపునిచ్చారు. హనుమంతుని భక్తునిగా ధర్మ రక్షణలో స్త్రీ రక్షణలో గో రక్షణలో పాల్గొని హిందువుగా జీవించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , బిజెపి నాయకులు ఉట్కూరి అశోక్ గౌడ్ , మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి , వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల , విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పోత్నాక్ రాఘ వేందర్ , జిల్లా కార్యదర్శి గీస ఆనంద్ , ఉపాధ్యక్షులు చుక్కల శ్రీశైలం , కార్య అధ్యక్షులు పొల శ్రీనివాస్ గుప్తా , కేమోజు మల్లికార్జున్ , బజరంగ్దళ్ జిల్లా కన్వీనర్ బింగి భరత్ , నెమిలి నవీన్ , పట్టణ కన్వీనర్ జడల అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ....





**మన ప్రజావాణి ఖమ్మం టౌన్ ప్రతినిధి ఏప్రిల్ 2:** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామంలో 99రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలన రావాలని ఆనాటి సీఎల్పీ నేత,ఈనాటి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర చేశారని తెలిపారు..పాదయాత్రలో అనేకమంది ప్రజల సమస్యలు తెలుసుకుని ఈనాడు ఆ సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు..ప్రభుత్వం వచ్చిన 27 నెలలో ప్రజల సమస్యలు ఎంతవరకు తీర్చామని ఇంకా చేయవలసిన పనులు గురించి ప్రభుత్వం ఆలోచిస్తుందని పేర్కొన్నారు..రాష్ట్రంలో అట్టడుగు వర్గాల ప్రజలు కోరుకునేదే ఈ ప్రభుత్వం చేస్తుంది.రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడంతో పాటు, పంట పండించేందుకు ప్రభుత్వం పెట్టుబడి సాయం చేస్తుంది.రైతు పండించిన పంట కొనుగోలు చేయటంతోపాటు పంటకు బోనసిస్తూ రైతులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం..మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,నిరుద్యోగులకు ఉద్యోగాలు,పేద విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూలు గ్రామీణ ప్రాంత ప్రజల కోసం వైద్యం అందుబాటులో ఉంచుతుంది..గ్రామసభల ద్వారా గ్రామాల్లో సమస్యలు తెలుసుకుని పోషిత ప్రణాళిక చేసేందుకు 99 రోజుల కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు..

# చలివేంద్రం ప్రారంభం



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 2 :**గరిడేపల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ముందు గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీ మతిమేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గారి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించబడినది ఎండాకాలం దృశ్య వచ్చే పోయే ప్రయాణికులకు మంచినీరు అందించుటకు చలివేంద్ర ప్రారంభించబడినది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్ ఉప సర్పంచ్ మాతంగి సంజీవ పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరావు గ్వార్డు మెంబర్లు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు ఘన నివాళులు అర్పించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు





**..మన ప్రజావాణి కమాన్ టౌన్ ప్రతినిధి ఏప్రిల్ 2:** ఖమ్మం నగరంలోని లకారం ట్యాంక్ బండ్ వద్ద రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని, సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,వారి ఆశయ సాధనకు పాటుపడాలని కోరారు....ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీజ ,జిల్లా బీసీ సంక్షేమ అధికారి జ్యోతి,డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్,డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,వివిధ సంఘాల డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ డాక్టర్ శ్రీధర్ గౌడ్ నాయకులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# 10వ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి...

- పరీక్ష కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02ద:**పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. గురువారం రోజు తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పరీక్షా కేంద్రంలో నిర్వహణ ఏర్పాట్లు , విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా , ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో తాగునీరు , విద్యుత్ , ఫ్యాన్లు తదితర అంశాల గురించి అడిగి తెలుసున్నారు. పరీక్ష పూర్తయిన తర్వాత పోలీస్ బందోబస్తుతో పరీక్ష పేపర్లను జాగ్రత్తగా తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ , యం పి డి ఓ , పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ స్లీపింగ్ కార్మికులను తొలగించడం చాలా అన్యాయం రోడ్డున పడ్డ దళిత మహిళా కార్మికుల కుటుంబాలు.



**మంథని. మన ప్రజావాణి.** ఆర్టీసీ యాజమాన్యం తొలగించిన స్లీపింగ్ కార్మికులను తీసుకోవాలని సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి పిఏ ఆకుల చంద్రశేఖర్ కు స్లీపింగ్ కార్మికులతో వినతిపత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ మంతని పట్టణంలో ముత్యాలమ్మ వాడకు చెందిన నిరుపేద దళిత మహిళలు గత 20 సంవత్సరాలుగా ఆర్టీసీ డిపో మరియు బస్టాండ్ ప్రాంగణంలో స్లీపింగ్ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నారు ఉద్యోగాల కుదింపు పేరుతో ఆర్టీసీ యాజమాన్యం కార్మికులను తొలగించడం చాలా అన్యాయమని అన్నారు దీంతో కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయని మంత్రిగారు వెంటనే స్పందించి దళిత కుటుంబాలకు న్యాయం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సురేష్ కెవిపిఎస్ నాయకులు మంతని లింగయ్య సురేష్ బాబు రవి కార్మికులు రాజమణి రాజేశ్వరి వెంకటమ్మ శంకరమ్మ మమత స్వరూపలు పాల్గొన్నారు

# మర్కోడులో ప్రజాపాలన గ్రామసభ -- ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి: సర్పంచ్ సుతారి రమాదేవి





**మన ప్రజావాణి పినపాక నియోజకవర్గం ఫిబ్రవరి 3 :**అల్లపల్లి మండలం మర్కోడు గ్రామపంచాయతీలో గురువారం 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ శ్రీమతి సుతారి రమాదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో సర్పంచ్ రమాదేవి ఆత్మీయంగా ముచ్చటించి, వారి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు పరిస్థితిని సమీక్షించి, ప్రజలు తెలియ జేసిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ "ప్రజల భాగస్వామ్యం లేకుండా గ్రామాభివృద్ధి సాధ్యం కాదు. ప్రజల అభిప్రాయాలే అభివృద్ధికి మార్గదర్శకం" అని స్పష్టం చేశారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కట్టుబడి ఉన్నామని తెలిపారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం వంటి ప్రాథమిక సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉన్న పథకాల వివరాలు తెలియజేసి,వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి సంబంధించి దరఖాస్తులను సర్పంచ్‌కు అందజేశారు. వాటిని స్వీకరించిన సర్పంచ్ రమాదేవి, తక్షణ చర్యలు తీసుకుని సంబంధిత అధికారులకు పంపిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వగలబోయిన సతీష్, పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య, స్థానిక నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నాడు వత్తాసు.. నేడు కిషన్ రెడ్డి డ్రామాలు...

- కిషన్ జీ తెలంగాణ ప్రజలు మిమ్మల్ని నమ్మరు.
- భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి.



యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02:కిషన్ రెడ్డి జీ తెలంగాణ ప్రజలు కళ్ళు తెరిచారు కాబట్టే గత పదేళ్ల బిఆర్ఎస్ అవినీతి,కుటుంబ పాలనను తరిమికొట్టి రేవంత్ రెడ్డి సర్కార్‌ను తెచ్చుకున్నారు.మీరు పదేళ్లు కేంద్ర మంత్రిగా ఉండి , బిఆర్ఎస్ రాష్ట్రాన్ని దోచుకుంటుంటే ఏం చేశారు..? అప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారు..? వారితో మీరు మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నారా..? అందుకే తెలంగాణ ప్రజలు మిమ్మల్ని నమ్మలేదు , అధికారాన్ని ఇవ్వలేదు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల పాలు చేసినప్పుడు మాట్లాడని మీరు..ఇప్పుడు మేము ప్రాజెక్టులు , మెట్రో , మూసీ అభివృద్ధి కోసం తాపత్రయ పడుతుంటే అడ్డుపడుతున్నారు. కేంద్రం నుండి నిధులు తెచ్చే దమ్ము లేదు కానీ , పార్లమెంట్ వేదికగా కేవలం స్క్రిప్ట్ చదువుతూ రేవంత్ రెడ్డిని బద్నాం చేయాలని చూస్తున్నారు. కిషన్ రెడ్డి వాస్తవాలను మాట్లాడాలనిభువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.

# పరామర్శ...

- ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది.. - ఓ.నరసింహారెడ్డి.



గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 2:గరిడేపల్లి మండలంలోని గారకుంట తండా అడ్డరోడ్డు దగ్గర లో గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించిన.. బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు గుగులోతు నాగేశ్వరరావు గారి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి గారు......వారి కుటుంబాన్ని ఓదార్చిన తర్వాత ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగేశ్వరావు మృతి చాలా బాధాకరం, పార్టీకి తీరని లోటు అని వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో.. ఆయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్, హుజూర్నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, సర్పంచులు మాశెట్టి నాగలక్ష్మి శ్రీహరి, బోద సైదిరెడ్డి, మండల బీఆర్ఎస్ నాయకులు గుగులోతు హేమ్లా నాయక్, రామ్ సైదులు, నట్టే సైదయ్య, సందీప్ నాయక్, రవీందర్ నాయక్, ఉమ్మడి నల్లగొండ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగశేఖర్, సోషల్ మీడియా సభ్యులు పంగ వీరస్వామి, బోధ శ్రీనివాసరెడ్డి, బాలు నాయక్, నరేందర్ నాయక్, వెంకట్ రామ్, లకుపతి,తదితరులు ఉన్నారు.

# మొట్టమొదటి మహిళా భవనాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్...

- ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.





యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02:యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం సర్వేపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి మహిళ సంఘం భవనాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య. రాష్ట్రంలో అనేక భవనాలు నిర్మాణంలో ఉన్న సందర్భంలో ఆత్మకూరు మండలం సర్వేపల్లి భవనాన్ని నిర్మాణం చేసి గురువారం రోజు ప్రారంభించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఈరోజు కీతవారిగూడెం మెయిన్ సెంటర్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 316 (వర్ధంతి).



గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 2: ఆత్మ బలిదాన్ దినోత్సవం సందర్భంగా తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం మండల కమిటీ మరియు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆ యొక్క వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు రాంబాబు గౌడ్ మాట్లాడుతూ సర్దార్ పాపన్న గౌడ్ గారి దొరలకి పెత్తందారులకి మొగలు సామ్రాజ్యం వాదులకి దీటుగా నిలబడి పోరాటం చేసిన వ్యక్తిగా అభివర్ణించడం జరిగింది మరియు గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పోలంపల్లి ఆనంద్ బాబు గౌడ్ మాట్లాడుతూ సర్దార్ పాపన్న గౌడ్ ఒక వ్యక్తి కాదు పెద్ద శక్తి అని అలాగే అలాంటి వ్యక్తి మన గౌడ కుటుంబంలో పుట్టడం మన అదృష్టంగా భావిస్తూ ఆ రోజులలోనే 12 మందితో సైన్యం ఏర్పరచుకొని 12 వేల మందితో సైన్యాన్ని తయారు చేసిన ధైర్యశాలి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొల్లెపల్లి రామనాదం గౌడ్ ,మాజీ సర్పంచ్ సంకబుడ్డి నర్సయ్య యాదవ్,మండల్ నాయకులు బొల్లెపల్లి శ్రీనివాస్ గౌడ్ గౌడ గీత కార్మిక సంఘం సొసైటీ చైర్మన్ పురుషోత్తం గౌడ్ శ్రీ కంట మహేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గుడుపురి గోపయ్య గౌడ్,జిల్లా నాయకులు నర్సింగ్ అంజయ్య గౌడ్ నాగ సైదులు గౌడ్ బక్కయ్య గౌడ్ గురవయ్య గౌడ్ తుమ్మల వెంకటేశ్వర్ల గౌడ్, ధనమూర్తి గౌడ్ కట్టుకోల సైదయ్య గౌడ్ గుండు సైదులు గౌడ్ నర్సింగ్ వెంకన్న గౌడ్ బొల్లెపల్లి లక్మినర్సు గౌడ్, మరియు గౌడ సంఘం యూత్ నాయకులు గుండు వీరబాబు గౌడ్, గుండు రమేష్ గౌడ్ ,గుండు సతీష్ గౌడ్ తండా వినోద్ గౌడ్ , మండవ నాగేశ్వరావు గౌడ్, గుండు సురేష్ గౌడ్ అమర గాని సతీష్ గౌడ్ ,యశ్వంత్ గౌడ్, గుండు సైదులు గౌడ్ అశోక్ గౌడ్ వీరాంజిగౌడ్, మల్లారపు లింగయ్య గౌడ్, పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ -- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందజేత

మన ప్రజావాణి పినపాక నియోజకవర్గం ఫిబ్రవరి 3:మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అర్హులైన దివ్యాంగులకు స్కూటీలు, వీల్‌చెయర్లు, ట్రైసైకిళ్లు వంటి ఉపకరణాలను పంపిణీ చేశారు. మొత్తం రూ.28.70 లక్షల విలువైన ఉపకరణాలను 35 మంది లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగుల జీవితాన్ని సులభతరం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి ఒక్కరు స్వావలంబనతో జీవించేలా ప్రభుత్వం సహకారం అందిస్తోందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.అలాగే కొంతమంది దివ్యాంగులకు స్వయం ఉపాధి కల్పించే ఉద్దేశంతో ఆర్థిక సహాయ



చెక్కులను కూడా అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడం తో పాటు వారి దైనందిన జీవితంలో సౌలభ్యం కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యమని ఎమ్మెల్యే వివరించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ స్వర్ణ



జ్యోతి లెనిన్, ఎమ్మార్వో నరేష్, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఎస్. గణేష్, భాగం రవి, తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తున్నాం

- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.

యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం రోజు భువనగిరి పరిధిలోని 31వ వార్డులో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 కార్యచరణలో బాగంగా వార్డు సభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.ముందుగా జాతీయ గీతాలపనతో వార్డు సభను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాల పై ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రసంగాన్ని చదివి వినిపించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు ప్రతి అర్హుడికి చేరేలా చూడడం జరుగు తుందని అన్నారు. రైతు రుణ మాఫీ , రైతు బీమా , ఇందిరమ్మ ఇళ్లు , స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాల పంపిణీ , కొత్త రేషన్ కార్డులు , పాస్ బుక్కులు , సన్న బియ్యం పంపిణీ , వైద్య సేవలు , డైట్ చార్జీల పెంపు , తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పూర్తి వివరాలను



గ్రామ ప్రజలకు తెలియజేశారు. రైతు భరోసా , గృహజ్యోతి , మహా లక్ష్మి పథకాలు ప్రజలకు చేరేలా అధికారులు కృషి చేస్తున్నారని అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాలు వినియోగించుకోవాలన్నారు.త్రాగునీరు , రహదారులు , పారిశుధ్య , విద్య , వైద్య సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామాలను అందంగా తీర్చి దిద్దుకుంటూ ప్రతి ఒక్కరు భాగ్యస్వామ్యమై గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడాలని సూచించారు. వార్డులలో ఏమైనా సమస్యలు ఉంటే అట్టి సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చూడడం జరుగుతుందని కలెక్టర్ వార్డు ప్రజలకు సూచించారు. వివిధ



ప్రభుత్వ శాఖల పథకాలు లబ్ధిదారులు పొందుతున్న వివరాలను క్షుణ్ణంగా వివరించారు. అదే విధంగా నూతన పథకాలైన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం , ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా , మధ్యాహ్న భోజన పథకం , ఇంటర్మీడియట్ కు విస్తరణ , వివరణ ప్రతిభావంతో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోటర్ వాహనాలు , పంటల వైవిధ్యం , సహజ సేంద్రియ వ్యవసాయం పథకాలపై గ్రామ సభలో ప్రజలకు వివరించారు.ఈ వార్డు సభలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగేళ్లపల్లి శ్రీవాణి , వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల , 31 వ వార్డు కౌన్సిలర్ సుమయ్య తభసుమ్ , సంబంధిత అధికారులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి శ్రీవారికి ఘనంగా తిరుప్పావడ సేవ...

- కమనీయం కడు రమనీయం స్వర్ణగిరీశున్నీ కళ్యాణ మహోత్సవం.

యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02: కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం కోసం స్వామి వారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ అంటారు. ప్రతి గురువారం రోజు నైవేద్య సమయంలో తిరుప్పావడ జరుగుతుంది. అప్పుడు సుమారు 450 కిలోల అన్న ప్రసాదాన్ని , లడ్డు , వడ తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. వేదమంత్రోచ్ఛారణలతో అర్చించి కర్పూరమంగళ హారతులు సమర్పించారు.ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సుగంధ భరిత పుష్ప మాలలతో అలంకరించి స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్య కరములచే అంగరంగ వైభవంగా నిర్వహించగా భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. నేడు



హనుమాన్ జయంతి విజయోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో కొలువుదీరి ఉన్న 40 అడుగుల శ్రీ కార్యసిద్ధి హనుమాన్ మహా విగ్రహానికి విశిష్ట అభిషేకాలు నిర్వహించడం జరిగింది. సుగంధ ద్రవ్యాలతో పలు రకాల పుష్పాలతో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ ల దంపతుల స్వహస్తాలతో అభిషేకాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. శ్రీ ఆంజనేయ స్వామి వారి కృపా కటాక్షం కోసం అనేకమంది భక్తులు ఈ మహోత్సవంలో పాల్గొన్నారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా



భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడ వీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీవారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగు తున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , ఆలయ చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# చెన్నారావుపేటలో ఘనంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ

- అభివృద్ధి పథంలో గ్రామాన్ని తీర్చిదిద్దుతాం.. సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి.

చెన్నారావుపేట ఏప్రిల్ 02 (ప్రజావాణి) :చెన్నారావుపేట గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామసభను అత్యంత ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో గ్రామాభివృద్ధి భవిష్యత్తు ప్రణాళికలపై కీలక చర్చలు జరిగాయి.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన ప్రజా ప్రభుత్వమని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో నియోజకవర్గంతో పాటు చెన్నారావుపేట గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఇందిరమ్మ రాజ్యంలో రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని అర్హులైన





ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలోని సమస్యల పరిష్కారానికి ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలను



సేకరించారు. ప్రజల సహకారంతోనే అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని పేర్కొన్నారు.వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితాను సభలో ప్రదర్శించి ప్రజల నుంచి అభ్యంతరాలు సూచనలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎం.బాలకృష్ణ, తాసిల్దార్ అబీద్ అలీ, పిహెచ్‌సీ వైద్యాధికారి సరోజ, విద్యుత్ శాఖ ఏఈ వి.సంపత్, గ్రామపంచాయతీ కార్యదర్శి బత్తుల నర్సయ్య, ఉపసర్పంచ్ దొంతి శ్రీనివాస్, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో రామలింగేశ్వరుని కల్యాణోత్సవం

- కనువిందు చేసిన సీపీఎం మేకపోతుల ప్రభ బండి.

చెన్నారావుపేట ఏప్రిల్ 02 (ప్రజావాణి):మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. గ్రామంలో ఏటా నిర్వహించే సంప్రదాయంలో భాగంగా గురువారం రాత్రి నిర్వహించిన ప్రభల ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ముఖ్యంగా సీపీఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేకపోతుల ప్రభ బండి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.జీడిగడ్డ తండా నుండి ఆలయం వరకు సాగిన ఈ ప్రభ బండి ఊరేగింపులో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని డప్పు వాయిద్యాల నడుమ నృత్యాలు చేస్తూ సందడి చేశారు. భక్తి పాటలు ఆటపాటలతో ఊరేగింపు కోలాహలంగా సాగింది. అనంతరం ఆలయం చుట్టూ ప్రభ బండిని తిరుగుతూ భక్తులు శ్రీ రామలింగేశ్వర స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు.ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఆర్థిక అభివృద్ధిని సాధించాలని ఈ సందర్భంగా నాయకులు స్వామివారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్, ఏరియా కమిటీ సభ్యులు ఏనుగుతల నరేష్,పార్టీ నాయకులు కుక్కల అశోక్, భూక్య కిషన్, భూక్య ఊమ్లా, లచ్చు నాయక్, భూక్య బానే, మడ్డి కుమారి, గొల్లపల్లి రాజ్ కుమార్, కుక్కల రాజు, కసరబోయిన కట్టయ్య, గుడిగంటి మొగిలి, భూంబత్తుల కట్టయ్య, భూక్య రఘు, వీరన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజాపాలనతోనే పేదల సంక్షేమం

**● సర్పంచ్ మహబూబ్ సింగ్ రాథోడ్.**

**చెన్నారావుపేట ఏప్రిల్ 2 (ప్రజావాణి) :**ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షపాతి అని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని చెరువుకొమ్ము తండా సర్పంచ్ మహబూబ్ సింగ్ రాథోడ్ కొనియాడారు. గురువారం చెన్నారావుపేట మండలం, చెరువుకొమ్ము తండా గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా గ్రామీణ పేదలకు అందుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. గత పాలకులు విస్మరించిన పథకాలను నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డుల జారీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 500లకే



గ్యాస్ సిలిండర్ సన్న బియ్యం సరఫరా సన్నవడ్లకు బోనస్ ఇందిరమ్మ ఇండ్లు, వడ్డీ లేని రుణాలు ఇందిరమ్మ కుటుంబ భీమా వంటి పథకాలు పేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తున్నాయని వివరించారు. గ్రామసభలో భాగంగా ప్రజల నుండి తాగునీరు రహదారులు పారిశుధ్యం వీధిలైట్ల సమస్యలను సర్పంచ్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామ పరిధిలోని



ప్రతి సమస్యను గుర్తించి వాటిని త్వరితగతిన పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొర్ర మోహన్, స్పెషల్ ఆఫీసర్ ఓరుగంటి కట్టయ్య, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీదేవి, పాఠశాల హెచ్ఎం వెంకన్న, వార్డు సభ్యులు రవి, స్వామి, అంగన్‌వాడీ టీచర్లు రాణి, మంజుల, ఆశా వర్కర్ సునీతతో పాటు గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పొనుగోడు లో పాపన్న గౌడ్ కి ఘన నివాళులు.



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 2:**ఈరోజు గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ గారి 316 వ వర్ధంతి సందర్భంగా పొనుగోడు గ్రామ గౌడ యువత ఆధ్వర్యంలో మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాపన్న గౌడ్ ఒక్క గౌడ కులం కోసం మాత్రమే కాకుండా సమాజంలో అణగారిన వర్గాలకు గొంతుకై నినందించారన్నారు. ఆనాటి కాలంలోనే బహుజన వర్గాలను ఐక్యం చేసి గోల్కొండ కోటని ఏలిన ఘనుడు అన్నారు. నేటి యువత వారు చూపిన మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చామకూరి అంజి గౌడ్, చామకూరి మహేష్ గౌడ్ , అనంతు ఉమేష్ గౌడ్, అనంతు మహేష్ గౌడ్, చామకూరి వీరబాబు గౌడ్, అనంతు నాగరాజు గౌడ్, అనంతు మల్లయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు...

# ఉప్పుసాకలో ప్రజా పాలన గ్రామసభ

**● ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామ అభివృద్ధి.**
**● సర్పంచ్ వర్ష మంగమ్మ గారు**

**మన ప్రజావాణి బూర్గంపాడు మండలం ఫిబ్రవరి 3** బూర్గంపాడు మండలం , ఉప్పుసాక గ్రామపంచాయతీలో గురువారం 99 రోజుల ప్రజా పాలన = ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ శ్రీమతి వర్షం మంగమ్మ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో సర్పంచ్ వర్షం మంగమ్మ గారు ఆత్మీయంగా ముచ్చటించి వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును సమీక్షించి ప్రజలు తెలియజేసిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యం లేకుండా గ్రామ అభివృద్ధి సాధ్యం కాదు అని , ప్రజల అభిప్రాయాలే గ్రామాభివృద్ధికి మారదర్శమని స్పష్టం చేశారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కట్టుబడి ఉన్నామని తెలిపారు. గ్రామంలో తాగునీరు రహదారులు విద్యుత్ విద్య పారిశుధ్యం ఆరోగ్యం వంటి ప్రాథమిక సౌకర్యాలపై



ప్రత్యేక దృష్టిసరించి అభివృద్ధి పనులకు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు , ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సకాలంలో పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సర్పంచ్ కు అందజేశారు. వాటిని స్వీకరించిన సర్పంచ్ మంగమ్మ గారు తక్షణ చర్యలు నిమిత్త అధికారులకు పంపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వర్ష. మంగమ్మ గారు ఉప సర్పంచ్ పోదాం సుధాకర్ గారు . గ్రామపంచాయతీ సెక్రటరీ రమేష్ గారు



మరియు వార్డు సభ్యులు అజ్మీర బాబురావు గారు కొరస.వెంకటేష్ గారు సోడి చంటి గారు ధరావత్ జానకి గారు బొల్లి రామకృష్ణ గారు మడకం అరుణ గారు మరియు కాంగ్రెస్ పార్టీ ఉప్పు సాక గ్రామ శాఖ అధ్యక్షుడు కందుల రాంబాబు గారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరస లక్ష్మయ్య గారు, కొరస. వెంకటశ్వర్లు, బొప్ప ని.ప్రసాద్ గారు, సపవత్.సీతారాం గారు , గూగులోత్.రమేష్ గారు, ఇస్లావత్. గాంధీ గారు, సోడే తిరుపతి గారు, ఎడమ రామారావు గారు ధరావత్. శంకర్ గారు, ధరావత్.కాంతారావు గారు, వివిధ శాఖ అధికారులు, మరియు స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం దందా చేస్తే జైలే పౌరసరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటి: మాచాన రఘునందన్

**నల్లగొండ జిల్లా బ్యూరో (ప్రజావాణి ) ఏప్రిల్02** మునుగోడు నియోజకవర్గం గట్టుప్పల రేషన్ బియ్యం తో దందా చేస్తే పి డి యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయడం ఖాయం అని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ హెచ్చరించారు గురువారం నాడు ఆయన ఘట్టుప్పల పోలీసులు పట్టుకున్న అనుమానిత ప్రజా పంపిణీ బియ్యం ను పరిశీలించారు ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ కొందరికి రేషన్ బియ్యం తో దందా చేయడం ఓ అలవాటు గా మారిందని ఆక్షేపించారు రేషన్ బియ్యం దందా కేసుల్లో 2,3 పర్యాయాలు పట్టుబడ్డ వారిని పి డి యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసి జైలు కు పంపడం తథ్యం అని స్పష్టం చేశారు



# ఉప్పరపల్లిలో కన్నులపండువగా శివపార్వతుల కల్యాణం

**■ భక్తిశ్రద్ధలతో ప్రభబండ్ల విన్యాసాలు..**
**■ ఘనంగా మహా అన్నదానం.**
**■ 106 మంది దాతల సహకారంతో రూ. 1,21,052 నగదు 4.75 క్వింటాళ్ల బియ్యం సేకరణ.**

**చెన్నారావుపేట ఏప్రిల్ 02 (ప్రజావాణి) :**వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో బుధవారం రాత్రి వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన ఈ కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ నిర్మాణానికి పూర్వం స్థలాన్ని దానం చేసిన దివంగత కొత్వాల రామచందర్ రావు జ్ఞాపకార్థం, ఆయన భార్య కుమార్తెలను గ్రామ ఆలయ కమిటీ పెద్దలు సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రభబండ్ల విన్యాసాలు సాంస్కృతిక నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ వట్టే రవికిరణ్ రెడ్డి మాట్లాడుతూ.. ఉప్పరపల్లి ఉద్యోగ వ్యాపార వ్యవసాయదారుల సంఘం గ్రూపులోని 106 మంది దాతల



సహకారంతో రూ. 1,21,052 నగదు, 4.75 క్వింటాళ్ల బియ్యాన్ని సేకరించి మహా అన్నదాన కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించినట్లు తెలిపారు. విరాళాల సేకరణలో కీలక పాత్ర పోషించిన గ్రూప్ అడ్మిన్ ఫౌండర్ పులి దేవేందర్ ముదిరాజ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రూప్ క్రియేటర్ ప్రభుత్వ ఉపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. అన్ని దానాలకంటే అన్నదానం మిన్న అని పుట్టిన ఊరి రుణం తీర్చుకునే భాగ్యం దాతలకు దక్కిందని కొనియాడారు. ఓపిక సహనంతో ముందుకు సాగితే విజయం సాధ్యమని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ వైస్ చైర్మన్ పోలాటి గణపతి రెడ్డి, కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు,





గ్రామ సిబ్బంది, దాతలు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 02:**రామగిరి మండలం లో బహుజనుల ఆత్మగౌరవం కోసం,పీడిత,తాడిత ప్రజల కోసం జీవితాంతం పోరాడిన మహాయోధుడు, గోల్కొండనేలిన బహజన బందూక్ మన సర్దార్ సర్వాయి పాపన్న అని మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్ కొనియాడారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండల కేంద్రమైన సెంటనరీ కాలనీలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. బహుజనుల ఆత్మగౌరవం కోసం పోరాటం చేసి గోల్కొండ కోటను వశపరుచుకున్న పోరాటయోదుడు తెలంగాణలో పుట్టడం, అందునా గౌడకులంలో పుట్టడం మనందరికీ గర్వకారణమన్నారు. ఆయన చూపిన పోరాట స్ఫూర్తితో బహుజనులందరం రాజ్యాధికారం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కమలాపురం గ్రామసభలో కుక్కల రామచంద్రం

**మన ప్రజావాణి ఖమ్మం టౌన్ ప్రతినిధి ఏప్రిల్ 2 :**ముదిగొండ మండలం కమలాపురం గ్రామ సభలో కుక్కల రామచంద్రం సభను ఉద్దేశించి మాట్లాడుతూ అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండున్నర సంవత్సరాలుగా ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలుపరచాలని వికలాంగులకు 6000 వితంతువులకు ఇస్తానన్న పెన్షన్లు 4000 వెంటనే విడుదల చేయాలని రాష్ట్రంలో మరియు కమలాపురం గ్రామంలో అనేక ఎకరాల్లో మొక్కజొన్న పంటని రైతులు పండించినారు అట్టి మొక్కజొన్న పంటని మా గ్రామంలో మార్కెట్టు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతుకి గిట్టుబాటు ధర కింటాకి 2500 కల్పిస్తూ ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేయటం జరిగింది. అంతేకాకుండా కళ్యాణ లక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇయ్యాలని చెప్పి డిమాండ్ చేయటం జరిగింది అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది గ్రామంలో



పబ్లిక్ ప్రదేశాల్లో ఉన్న సర్కార్ కంప పిచ్చి మొక్కల్ని తొలగించి దోమల నుండి గ్రామంలో ఉన్న కుక్కల బారి నుండి ప్రజలను కాపాడాలని అలాగే గ్రామంలో ఉన్న అనేక సమస్యలపై ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సమస్యల పరిష్కారానికి గ్రామపంచాయతీ పని చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బత్తుల వీరారెడ్డి సిపిఎం పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు మరికంటి



వెంకన్న సిపిఎం పార్టీ కమలాపురం గ్రామ శాఖ కార్యదర్శి కుక్కల కుటుంబరావు గారు సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బొజ్జ వెంకట్ కుక్కల వీరబాబు బిఆర్ఎస్ పార్టీ కమలాపురం అధ్యక్షులు నూక లింగస్వామి తెలుగుదేశం పార్టీ శాఖ సభ్యులు మరికంటి సత్యనారాయణ మరియు గ్రామ పెద్దలు సిపియం పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ నాయకులుపాల్గొన్నారు

# అశ్వాపురంలో ప్రత్యేక గ్రామసభ -- ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధికి పిలుపు

**మన ప్రజావాణి పినపాక నియోజకవర్గం ఫిబ్రవరి 3:**అశ్వాపురం మండలం అశ్వాపురం గ్రామపంచాయతీలో గురువారం "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రత్యేక గ్రామసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సర్పంచ్ బానోత్ సదర్ లాల్ అధ్యక్షత వహించగా, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు



ప్రజలకు మరింత చేరువ కావాలని, గ్రామసభల ద్వారా గ్రామ స్థాయి సమస్యలను గుర్తించి ప్రజల భాగస్వామ్యంతో పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సభను రాష్ట్ర గీతంతో ప్రారంభించిన సర్పంచ్ సదర్ లాల్ గ్రామపంచాయతీ పరిధిలో అమలు అవుతున్న సంక్షేమ పథకాల వివరాలను వెల్లడించారు. అలాగే గ్రామస్థాయి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి. ముత్యాలరావు, ఎంఆర్ఓ మణిధర్, మండల ప్రత్యేకాధికారి, ఉపసర్పంచ్ తుళ్లూరి ప్రకాష్ రావు, పంచాయతీ కార్యదర్శి కందిమళ్ల శ్రీకాంత్, మండల స్థాయి అధికారులు, గ్రామ దీపికలు, అంగన్వాడీ, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాపాలనతోనే పేదల సంక్షేమం

**● సర్పంచ్ భూక్యా రాజు నాయక్ .**

**ప్రజావాణి, ముస్తాబాద్ :**ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షపాతి అని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని మోర్రాపూర్ గ్రామ సర్పంచ్ భూక్యా రాజు నాయక్ కొనియాడారు. గురువారం ముస్తాబాద్ మండలం, మోర్రాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజు నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా గ్రామీణ పేదలకు అందుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. గత పాలకులు విస్మరించిన పథకాలను నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డుల జారీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 500లకే గ్యాస్ సిలిండర్ సన్న బియ్యం సరఫరా సన్నవడ్లకు బోనస్ ఇందిరమ్మ ఇండ్లు, వడ్డీ లేని రుణాలు ఇందిరమ్మ కుటుంబ భీమా వంటి పథకాలు పేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తున్నాయని వివరించారు. గ్రామసభలో భాగంగా ప్రజల నుండి తాగునీరు రహదారులు పారిశుధ్యం వీధిలైట్ల సమస్యలను సర్పంచ్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామ పరిధిలోని ప్రతి సమస్యను గుర్తించి వాటిని త్వరితగతిన పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవి కుమార్,సెక్రటరీ రాములు, స్పెషల్ ఆఫీసర్ దివ్య, వార్డ్ మెంబెర్స్ నవీన్, మానస, నరహరి నాయక్,మేనమ్మ,నర్సిహ నాయక్,గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.





# భుజస్కందాలపై శవపేటికను మోసిన ప్రభుత్వ విప్...

**● ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.**



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02:**యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర గాయకుడు కళాకారుడు యండి జహంగీర్ గురువారం రోజు గుండె పోటు తో మృతి చెందాడు. ఈ సందర్భంగా ఎండి జహంగీర్ శవపేటిక (జానాజా డోలిని) ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య తన బుజ స్కందాలపై మోసి ఘనమైన నివాళులర్పించారు. జహంగీర్ గురించి మాట్లాడుతూ కళతో ప్రజల గుండెల్లో చైతన్యం నింపిన గొప్ప యోధుడు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి అలాగే తన వంతుగా ఎండి జాంగిర్ కుటుంబానికి సహకారం అందిస్తామని తెలిపారు. ఉద్యమ సమయంలో ప్రస్తుత సమయంలో గజ్జెల శబ్దంలో గళమెత్తిన విప్లవ స్వరానికి జోహార్లు తెలిపారు. బడుగు బలహీన వర్గాల కన్నీళ్లను గీతలుగా మలిచిన మహాను భావుడికి నివాళులు తెలిపారు. తన గాత్రంతో ప్రజా సమస్యలను ప్రపంచానికి వినిపించిన మహోన్నత వ్యక్తిత్వానికి జోహార్లు , కళాకారుడిగా మాత్రమే కాదు , సమాజ మార్గదర్శిగా నిలిచిన మహాను భావుడికి ,ఆయన స్వరం ఆగిపోయినా, ఆయన ఆలోచనలు చిరస్థాయిగా నిలిచి పోతాయన్నారు.

# బెజ్జంకిలో వైభవంగా శకకోత్సవ వేడుకలు

**బెజ్జంకి,ఏప్రిల్ 2(ప్రజావాణి):**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం, ఏకశిలా కొండపైన వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శకటోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల నిర్వహణలో సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, బెజ్జంకి ఎస్సై సౌజన్య ముఖ్య పాయింట్‌లలో మోపు (తాడు సహాయంతో )పోలీస్ బందోబస్తుతో పోలీసులు పహార మధ్య ఎడ్ల బండ్లు, ట్రాక్టర్,ఆటోలు,ఇతరత్ర వాహనాలు గుట్ట చుట్టూ నిర్వహించిన ఆకర్షణలు ప్రజలకు మనోహరంగా అనిపించాయి.ఈ యొక్క ముఖ్యమైన జాతరలో మేకల బండి ప్రధాన ఆకర్షణగా నిలిచింది.పోలీసుల కఠిన పహార, ముందస్తు భద్రతా ఏర్పాట్ల కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ఉత్సవం విజయవంతంగా ముగిసింది. ఆలయ కమిటీ సభ్యులకు, పోలీసుల సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 5 పోలీస్ పోలీస్ స్టేషన్ల ఎస్సై లు,కానిస్టేబుల్లు,పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# చండూరు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్316 వర్ధంతి



**నల్లగొండ జిల్లా బ్యూరో (ప్రజావాణి) చండూరు ఏప్రిల్02** గురువారం పట్టణంలో పాపన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు గౌడ సంఘం పెద్దలు పాపన్న ఆశయాలను నెరవేరుస్తామంటూ నినాదాలు చేస్తూ భారతదేశంలోనే తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఈయన 17వ శతాబ్దంలోనే తెలంగాణ నేలపై మొగుల్ పాలన అరాచకాలు భూస్వాముల నిరంకుశత్వం దేశముకుల దోపిడీలు తీవ్రంగా సాగుతున్న కాలం ఆ సమయంలో ఒక సామాన్య కల్లుగీత కార్మికుడు తన కత్తిని ఖడ్గంగా మార్చి అణగారిన బహుజన కులాలను ఏకం చేశాడు వలసవాదుల శక్తులకు వ్యతిరేకంగా పోరాడి సొంత రాజ్యం స్థాపించిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని చండూర్ గౌడ సంఘం నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షులు నకేరకంటి బిక్షమయ్య గౌడ్ గౌరవాధ్యక్షులు వడ్డేపల్లి గోపాల్ గౌడ్ ప్రధాన కార్యదర్శి మోగుదాల శేఖర్ గౌడ్ కోశాధికారి బొల్లె పల్లి రాజు గౌడ్ ఉపాధ్యక్షులు మోగుదాల పెద్ద దశరథ గౌడ్ నల్ల సత్యనారాయణ గౌడ్ తండు వెంకన్న గౌడ్ గీత కార్మికుల సంగం మండల అధ్యక్షులు తాందారి యాదయ్య గౌడ్ కార్యదర్శి మొగుదాల వెంకటేశం గౌడ్ చే నగాని అంజయ్య గౌడ్ పందుల వెంకటేశం గౌడ్ అనంతుల మల్లేశం గౌడ్ గౌడ సంఘం నాయకులు గీతా కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్



**రాయికల్:ఏప్రిల్ 02 (ప్రజావాణి):**బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని రాయికల్ మండల గౌడ సంఘం అధ్యక్షులు ఉత్కం సాయగౌడ్ అన్నారు. గురువారం రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంతో పాటు మండల వ్యాప్తంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలకు,చిత్రపటాలకు పూలమాలలు వేసి 316 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాయికల్ మండల గౌడ సంఘం అధ్యక్షులు ఉత్కం సాయాగౌడ్ మాట్లాడుతూ అణగారిన వర్గాల సబ్బండ జాతుల రాజ్యాధికారం కోసం పోరాడి భూస్వామ్య ఫ్యూడల్ పెత్తం దారుల వ్యవస్థలను అణచివేసి సబ్బండ బహుజన కులాలను ఐక్యం చేసి బహుజన రాజ్యం స్థాపించినా గొప్ప వీరుడు బహుజన చక్రవర్తి శివాజీ తో సమానమైనా గొప్ప బహుజన యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఇటిక్యాల గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్,నాయకులు కాటిపెల్లి గంగారెడ్డి,గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు జవ్వాజి నర్సాగౌడ్,ఉపాధ్యక్షులు అనుపురం సత్తయ్య గౌడ్, కోశాధికారి నేరెళ్ల గంగాధర్, కౌండిన్య యూత్ సభ్యులు, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నస్రుల్లాబాద్ మండలం లో హనుమాన్ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం.



**నసురుల్లాబాద్ ఏప్రిల్ 01 (మన ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండలంలో అన్ని గ్రామాలలో హనుమాన్ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు గురువారం రోజున హనుమాన్ జయంతి సందర్భంగా నస్రుల్లాబాద్ మండలం పరిధిలో హనుమాన్ ఆలయ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు, గ్రామ పెద్దలు యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ను కలిసిన గోపి...

**ప్రజావాణిదుబ్బాక నియోజకవర్గం ఏప్రిల్ 01 :**ఎర్రవెల్లి ఫాంహౌస్ లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారిని మర్యాదపూర్వకంగా చేగుంట మండల యువ నాయకులు మాసుల గోపాల్.



# సర్వాయి పాపన్న త్యాగ స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం...

- జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02:**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ త్యాగస్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ అన్నారు.గురువారం రోజు జిల్లా కలెక్టరేట్ సమావేశా మందిరంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316 వ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ పాపన్న గౌడ్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించారు. సమాజంలో మంచి విలువలు , త్యాగ స్ఫూర్తిని పెంపొందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధికారి సాహితి , జిల్లా ట్రెజరీ అధికారి సంపూర్ణ , కలెక్టరేట్ ఏ.ఓ అంజన్ రెడ్డి , సబ్ ట్రెజరీ అధికారి ప్రతిమ గౌడ్ , కుల సంఘ నాయకులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులు ఎక్కువగా జీవిస్తున్న మందస లో ఐటీడీఏ ప్రాజెక్టు మంజూరు చేయాలి...

- ఇక్కడ ఇదివరకున్న ఐటిడిఏ ను పునరుద్ధరించాలి ...
- రైతు కూలీ సంఘం, గిరిజన శక్తి సంక్షేమ సంఘాలు డిమాండ్

**పలాస ప్రజావాణి ప్రతినిధి :**శ్రీకాకుళం జిల్లా మందస మండలం లో గిరిజనులు ఎక్కువగా జీవిస్తున్న మందసలో ఐటీడీఏ ప్రాజెక్టు మంజూరు చేయాలనీ కోరుతూ రైతు కూలీ సంఘం, అలాగే గిరిజన శక్తి సంక్షేమ సంఘాలు గిరిజన లను తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. మందస లో రాజు పాలనా ఇక్కడ నుంచే సాగింది.. అలాంటి మందస మండలంలో ఐటిడిఏ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని కోరుతూ సంఘాలు గత వారం రోజులుగా ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు.సమావేశము లో భాగంగా కుడుమ సాయి గిరిజన గ్రామము లో సమావేశం జరిగింది. ఈ సమావేశములో రైతుకూలీ సంఘము రాష్ట్ర నేత కోనేరు రమేష్ అలాగే గిరిజన శక్తి సంక్షేమ సంఘం అధ్యక్షుడు సవర నరసింహారావు లు మాట్లాడుతూ గతము లో తెలుగు



దేశము ప్రభుత్వము హయాములో గిరిజనలకు కోసము ఐటిడిఏ ప్రాజెక్టు ఇక్కడ ఏర్పాటు చేశారు.. తర్వాత వచ్చే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము ఇక్కడ ఉన్న ఐటిడిఏ ను వేరే ప్రాంతానికి తరలించారని గుర్తు చేశారు. అయితే గిరిజనులు ఎక్కువగా జీవిస్తున్న నాలుగు మండలాలకు అవసరం అయినా ఐటిడిఏ ప్రాజెక్టు మందస మండలం లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్ లో ఇక్కడ ఐటిడిఏ ప్రాజెక్టు మంజూరు కోసం పెద్దఎత్తున ఉద్యమలించేస్తామని వారు తెలిపారు.. ఈ కార్యక్రమంలో గిరిజన శక్తి సంక్షేమ సంఘం





నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- గ్రామ సర్పంచ్ సంధ్య మహేందర్.
- ఖాదర్ పేటలో ఘనంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ.

**చెన్నారావుపేట ఏప్రిల్ 02 (ప్రజావాణి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మండలంలోనీ ఖాదర్ పేట గ్రామంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గూడ సంధ్య మహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధి భవిష్యత్తు ప్రణాళికలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సంధ్య మహేందర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన చివరి లబ్ధిదారు వరకు చేరేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు



నాటాలని పచ్చదనాన్ని కాపాడాలని కోరారు. మెరుగైన వైద్య సేవలు నిరంతర విద్యుత్ సరఫరా మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా గ్రామ పంచాయతీ పని చేస్తోందని ఆమె వివరించారు. అనంతరం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు.. అనారోగ్యంతో బాధపడుతున్న పెంతల రమకు



మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) చెక్కును సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు. ఆపద కాలంలో పేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, అధికారులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక సరఫరా పూర్తిగా ఆన్లైన్ ద్వారానే చేపట్టాలి...

- సంబంధిత అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02:**జిల్లాలో ఇసుక సరఫరా పూర్తి గా ఆన్లైన్ ద్వారానే చేపట్టాలని జిల్లా , కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం రోజు కలెక్టరేట్ , వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో ఇసుక సరఫరా , వినియోగం తదితర అంశాలపై ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ , రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి లతో కలిసి మైన్స్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల అవసరాల కోసం , ప్రభుత్వ అవసరాల కోసం అవసర మైన ఇసుక ను పూర్తి గా ఆన్లైన్ విధానం లోనే చేసుకొని పొందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇసుక అక్రమ రవాణాను అరి కట్టేందుకు మ్యానువల్ విధానానికి స్వస్తి పలుకుతూ జిల్లాలో పూర్తిగా ఆన్లైన్ ద్వారా ఇసుక రవాణా జరిగేలా మన ఇసుక వాహనం ఆన్లైన్



బుకింగ్ విధానాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. దీనివల్ల ఇసుక అక్రమ రవాణాకు ఆస్కారం ఉండదని అన్నారు.

ఇసుక రీచ్‌ల వద్ద నియమ నిబంధనలు కచ్చితంగా పాటించడంతో పాటు అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు.ప్రజలకు పారదర్శకంగా ఇసుక అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే , ఆన్లైన్ బుకింగ్ వ్యవస్థను సమర్థ వంతంగా అమలు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఇసుక



నిర్వహణను మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు.మండల తాసిల్దార్లు , గ్రామ పంచాయతీ అధికారులు ఆన్లైన్ ద్వారా ఇసుక ను బుక్ చేసుకోవాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , శేఖర్ రెడ్డి , అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ రవి కుమార్ , జిల్లా అధికారి విష్ణువర్ధన్ రెడ్డి , ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణ,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధ హోదా కల్పించడం పై పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష సంబరాలు చేశారు..

- కాశీబుగ్గ లోని జాతిపిత మహా గాంధీ విగ్రహం వద్ద ఎమ్మెల్యే శిరీష స్వీట్ తో ఆనందాన్ని వ్యక్తం చేశారు.

**పలాస ప్రజావాణి ప్రతినిధి :**శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం లోని పలాస లోని కాశీబుగ్గ లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద అమరావతి గా చట్టము చేయడం పై ఇక్కడ ఎమ్మెల్యే గౌతు శిరీష మినీ సంబరాలు చేశారు.. ముఖ్య ప్రధాన పార్టీ నాయకులు తో హుందాగా ఇక్కడ ఉన్న గాంధీ విగ్రహం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్లమెంట్ ఉభయసభలు ఏపీ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు-2026కు ఆమోదం తెలిపాయని తెలిపారు.లోక్‌సభ మరియు రాజ్యసభల్లో మూజువాణి ఓటుతో ఆమోదం పొందిన ఈ చట్టం, అమరావతిని ఏకైక రాజధానిగా నిర్ధారించి, భవిష్యత్తులో రాజధాని మార్పులకు అవకాశం లేకుండా చేసిందనీ గుర్తు చేశారు.అమరావతి చట్టబద్ధత – ముఖ్య అంశాలు:చట్టం ఆమోదం: 2026 ఏప్రిల్ 1న లోక్‌సభలో, 2న రాజ్యసభలో బిల్లు పాస్ అయింది.ఏకైక రాజధానిగా అమరావతిని ఏపీ ఏకైక శాశ్వత రాజధానిగా ఈ చట్టం గుర్తించింది.చట్ట సవరణ: 2014 పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 5కు సవరణలు చేయడం ద్వారా ఈ చట్టబద్ధత కల్పించారు.అభివృద్ధి పనులు: అమరావతిలో ?57,868 కోట్ల విలువైన 97 అభివృద్ధి పనులకు పరిపాలనా ఆమోదం లభించింది.ఈ చట్టం ప్రకారం, జూన్ నెల నుంచి అమరావతి చట్టబద్ధమైన రాజధానిగా మారుతుంది.ఈ చట్టం రావడంతో రాజధాని వివాదానికి తెరపడడమే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో నగరాన్ని అభివృద్ధి చేసే ప్రక్రియ వేగవంతం కానుంది. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి.. ఉభయసభల్లో అమరావతి







బిల్లుకు ... గురువారం ఇప్పటికే లోక్‌సభలో కూడా ఈ బిల్లు ఆమోదం పొందింది. దీంతో అమరావతి చట్టబద్ధ రాజధానిగా ఏర్పడింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ ఇది తెలుగు ప్రజలు ఆనందించాల్సిన సమయమని అన్నారు. గత ప్రభుత్వము రాజధాని కోసము ముడుముక్కల ఆట ఆడుతూ ఐదేళ్లు కాలము గడిపారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీసీ చైర్మన్ వజ్జ బాబురావు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ పీరుకట్ల విఠల్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బడ్డ నాగరాజు , ప్రాధమిక వ్యవసా య శాఖ అధ్యక్షుడు వంకల కూర్మారావు. పలాస వ్యవసాయ మార్కెట్ కమిటి అధ్యక్షుడు, మల్లా శ్రీనివాసరావు, లోడగల కామేశ్వర రావు, సార జోగారావు , వంకల కూర్మారావు, వజ్రపు కొత్తూరు దేశము పార్టీ అధ్యక్షుడు సూరాడ మోహన్ రావు, లయశెట్టి బీమారావు తదిరులు పాల్గొన్నారు..

# ఇసుక కావాలా..ఇప్పుడు ఆన్లైన్ లోనే

- మన ఇసుక వాహనం అమలు
- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్
- సంబంధిత అధికారులతో ఐడీఓసీలో సమావేశం




**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :**రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఇసుక తరలింపులో పారదర్శకత కోసం మన ఇసుక వాహనం అమలు చేస్తున్నామని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తెలిపారు.

మన ఇసుక వాహనం...

ఆన్లైన్ విధానం, అప్లికేషన్ డౌన్లోడ్, ఆన్లైన్ లో అనుమతులు జారీ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా సమీకృతకార్యాలయాల సముదాయంలో గురువారం తహసీల్దార్లు, పంచాయతీ కార్యదర్శులు,వార్డు ఆఫీసర్లు, గ్రామ పాలన అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నిర్మాణ పనులు, ఇందిరమ్మ ఇండ్లు, భవనాలు, ఇండ్ల నిర్మాణాలకు ఇసుక సెంటర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన మన ఇసుక వాహనం అప్లికేషన్, ఆన్లైన్ వెబ్ సైట్ లో నిర్మాణదారులు ఇసుక ఎలా బుక్ చేసుకోవాలి? డబ్బు ఎలా చెల్లించాలి? ఇసుక ఏ రీచ్ నుంచి పొందాలి? ఆన్లైన్ లో ఆయా అధికారులు ఇసుక అనుమతులు ఎలా జారీ చేయాలో స్పష్టంగా వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా లిమన ఇసుక వాహనం ఆన్లైన్ విధానం ద్వారా ఇసుక సరఫరా చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కమిటీ ఆమోదించిన ఇసుక రీచ్ ల నుంచే ఇసుక తరలించాలని తెలిపారు. ఇసుక తరలింపులో నేరుగా కూపన్లు ఇచ్చే విధానం నుంచి ఆన్లైన్ ద్వారా పొందే విధానం అమలు చేస్తామని, ఇసుక కేటాయింపు, తరలింపు పూర్తిగా పారదర్శకంగా ఉంటుందని వివరించారు. ఇసుక కోసం ఆన్లైన్ లో బుకింగ్ చేసుకునే విషయమై రెవెన్యూ అధికారులు సహాయం అందిస్తారని తెలిపారు.ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా మైనింగ్ అధికారి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలి: ఎమ్మెల్యే ఎం.ఎస్. ఠాకూర్



**మన 'సమగ్ర ప్రజావాణి' గోదావరిఖని** "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో 47, 48, 49 డివిజన్ల సంయుక్త వార్డు సభ మార్కండేయ కాలనీలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ నగరాన్ని ఉత్తర తెలంగాణలో ఉత్తమ నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ ప్రజల అభిప్రాయాలను స్వీకరించి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించేందుకు వార్డు సభలు నిర్వహిస్తున్నామని చెప్పారు. గత రెండేళ్లలో రూ.800 కోట్ల నిధులతో నగరంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, అదనపు కలెక్టర్, కమిషనర్ అరుణశ్రీ, కార్పొరేటర్లు మరియు అధికారులు పాల్గొన్నారు. నగరంలోని ఇతర వార్డుల్లో కూడా ఇదే తరహా సభలు నిర్వహించి ప్రజల సమస్యలను సేకరించారు.

# రాజారాంపల్లిలో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' గ్రామసభ




**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి, ఏప్రిల్ 02 (ప్రజావాణి):**జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో గురువారం రోజున 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక', 99 కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో భారీ గ్రామసభ నిర్వహించారు. స్థానిక సర్పంచ్ సంగ రమేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గ్రామ అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సభలో ప్రభుత్వం అమలు చేస్తున్న కీలక పథకాలపై అధికారులు ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు, ఉచిత విద్యుత్ పథకాల అమలు తీరు. రైతులకు పెట్టుబడి సాయం, రుణమాఫీ ప్రక్రియపై చర్చ, మహిళలకు ఆర్థిక భరోసా కల్పించే పథకంపై అవగాహన, స్వయం సహాయక సంఘాలకు అందుతున్న రుణాలు, వాటి వినియోగంపై సమీక్ష నిర్వహించారు. సంక్షేమ పథకాలతో పాటు గ్రామంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, భవిష్యత్తు ప్రణాళికల గురించి సర్పంచ్, అధికారులు గ్రామస్తులతో చర్చించారు. ప్రభుత్వ ఫలాలు ప్రతి లబ్ధిదారునికి చేరాలనే ఉద్దేశంతో ఈ ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం చాలా కీలకమని సర్పంచ్ సంగ రమేష్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృపాకర్, హౌసింగ్ ఎఈ గౌతమి, విద్యుత్ ఎఈ సమ్మయ్య, పంచాయతీ కార్యదర్శి మల్లేశం, ఉప సర్పంచ్ మెరుగు జానీ, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు మరియు మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలువలపై అక్రమ కట్టడాలు తొలగించాలి: ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్




**ప్రజావాణి// గోదావరిఖని** రామగుండం నగరంలోని కాలువలపై ఉన్న అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అధికారులను ఆదేశించారు. గురువారం మేయర్ మహంకాళి స్వామితో కలిసి 39వ డివిజన్ శివాజీ నగర్, కూరగాయల మార్కెట్ ప్రాంతాల్లో పర్యటించి కాలువల్లో పూడిక తొలగింపు పనులను పరిశీలించారు.వర్షాకాలానికి ముందే నగరంలోని అన్ని డ్రెయిన్‌లను శుభ్రం చేయాలని, నగరాన్ని స్వచ్ఛంగా ఉంచేందుకు ప్రత్యేక డ్రైవ్ కొనసాగించాలని సూచించారు. మార్కెట్ ప్రాంతంలో ప్రతి దుకాణం ముందు రెండు చెత్త బుట్టలు ఏర్పాటు చేయాలని వ్యాపారులకు తెలిపారు.కార్యక్రమంలో కార్పొరేటర్ తిప్పారపు మానస, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, అధికారులు పాల్గొన్నారు.

# అమరావతి చట్టబద్ధతపై టిడిపి శ్రేణుల ఘన సంబరాలు



**మన ప్రజావాణి చౌడేపల్లి, ఏప్రిల్ 2:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతికు చట్టబద్ధత కల్పించడంపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు గురువారం చౌడేపల్లిలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. స్థానిక బస్టాండ్ పరిసరాలు టపాసుల మోతతో మార్మోగిపోగా, పార్టీ కార్యకర్తలు ఆనందోత్సాహాలతో విజయోత్సవాన్ని జరుపుకున్నారు.ఈ సందర్భంగా దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి తమ కృతజ్ఞతలను తెలియజేశారు. మండల ప్రధాన కార్యదర్శి బోయకొండ సుబ్రమణ్యం (సుబ్బు) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.టపాసులు కాల్చుతూ "అమరావతి మా హక్కు -- మా గర్వం" అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ అమరావతిని శాశ్వత రాజధానిగా అభివృద్ధి చేయడం ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్ష అని, ఆ లక్ష్య సాధనలో ఇది కీలకమైన అడుగని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి అమరావతి కేంద్రబిందువుగా మారుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం బస్టాండ్ వద్ద ఉన్న ప్రయాణికులకు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలను పంచుకున్నారు. ప్రజలతో కలిసి ఆనందాన్ని పంచుకోవడం పార్టీ సంస్కృతి అని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు పొన్నా సోమశేఖర్, శ్రీధర్ రాజు (గిరి రాజు), పాళ్యం రెడ్డి, రాధాకృష్ణ, పరికిదొన చెంగల్రాయలు, విజయభాస్కర్ రెడ్డి, యనమసామనపల్లి నాగరాజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయోత్సాహాన్ని వ్యక్తం చేయగా, మొత్తం కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

# గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో కంటి శస్త్రచికిత్సలు ప్రారంభం




**ప్రజావాణి// గోదావరిఖని :**గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కంటి శస్త్రచికిత్సలను ప్రారంభించినట్లు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ఆప్తామాలజిస్ట్ డా. గోపికృష్ణ ఆధ్వర్యంలో తొలి కాటరాక్ట్ శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు. కంటి ఆపరేషన్ అవసరమైన ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యచరణ లో ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం

- తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



**ప్రజావాణి ఏప్రిల్ 02,సూర్యాపేట రూరల్ :**మండల పరిధిలోని టేకుమట్ల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ గ్రామ సభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజా శ్రేయస్సు కొరకై గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో ద్వారా ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందించుటకు మరియు అర్హులైన వారికి పథకాలలో భాగస్వామ్యం చేయుటకు అధికారుల ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రజా పాలనలో భాగంగా ప్రజలకు సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి కుటుంబానికి సన్న బియ్యం, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చేయూత పెన్షన్లు, గృహజ్యోతి, కొత్త రేషన్ కార్డులు, విద్యార్థులకు అల్పాహారం, వివిధ గ్రామ సమస్యల పరిష్కారం దిశగా మా ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని ఈ అవకాశాన్ని ప్రభుత్వ అధికారుల ద్వారా ప్రజల సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, ఆర్డీవో వేణుమాధవ్, స్థానిక సర్పంచ్ గట్టు జ్యోతి, సూర్యాపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, ఎంపీడీవో బాలకృష్ణ, రూరల్ ఎస్ఐ బాలు నాయక్, గ్రామ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు మహేశ్వరీ, శిరీష, పూలమ్మ, ఆనంద్, రమేష్, శ్రీను, వేణు, తదితర అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను ఆదుకోవాలి

- బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి ఏప్రిల్ 02 (ప్రజావాణి):**జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గొడిశెలపేట గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. వర్షాల ధాటికి దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు బుధవారం పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి, ఈదురు గాలుల దాటికి నేల కొరిగిన పంటను చూసి రైతులతో మాట్లాడి, వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... చేతికి వచ్చే తరుణంలో అకాల వర్షాలు కురవడంతో రైతులు కోలుకోలేని దెబ్బతిన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, పంట నష్టాన్ని అంచనా వేయాలని, రైతులకు తక్షణమే నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొండివైఖరి వీడి రైతులకు అండగా నిలవాలని, లేనిపక్షంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున రాస్తారోకోలు, ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ పర్యటనలో బిజెపి మండల అధ్యక్షులు రావు హనుమంతరావు, కిసాన్ మోర్చా అధ్యక్షులు రమేష్, కోశాధికారి సంతోష్, బూత్ అధ్యక్షులు రవి, బిజెపి సీనియర్ నాయకులు నవీన్, నాగరాజ్, శివ, శ్రీకాంత్, సురేష్‌తో పాటు పార్టీ కార్యకర్తలు, బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంకుషాపూర్ గ్రామంలో గ్రామసభ ప్రజా పాలన కార్యక్రమం విజయవంతం

- గ్రామ సర్పంచ్ కవిదే కుమారస్వామి ఉప సర్పంచ్ కడిపికొండ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో విజయవంతం





**జమ్మికుంట ఏప్రిల్ 2( ప్రజావాణి):**కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి ముఖ్యమంత్రి సందేశాన్ని గ్రామ ప్రజలకు వినిపించి గ్రామసభ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలు ఇందిరమ్మ గృహాలు రైతు భరోసా మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు సౌకర్యం 2శీశీ యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం రైతు బీమా ఇలా అనేక అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించడం జరిగినది అదేవిధంగా గ్రామంలోని పారిశుధ్యం తాగునీటి సమస్య విద్యుత్ దీపాలు ఉపాధి హామీ పనులపై అనేక రకాల అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది అంతేకాకుండా ఎవరైనా నిరుపేదలు ఉంటే రెండవ విడతలో ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తులు, వృద్ధాప్య పెన్షన్లకు, వితంతు పెన్షన్లకు, ఒంటరి మహిళ పెన్షన్లకు అర్హులైన ప్రతి ఒక్కరి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగినది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవిదే కుమారస్వామి, ఉప సర్పంచ్ కడిపికొండ కొండల్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి మౌనిక, తోపాటు ఏఈఓ రాంప్రసాద్, జిపిఓ ప్రతాపరాజు, ఏఎన్ఎం సంధ్యారాణి, ఆశా వర్కర్ నాంపల్లి కోమల, మహిళా సంఘాల వివో పద్మ, అటవీ శాఖ అధికారి బలరాం నాయక్, అంగన్వాడి టీచర్ శారద, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు మనీషా, విద్యుత్ శాఖ అధికారులు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సెల్పురి రవీందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



**రాయపోల్ ఏప్రిల్ 2 ప్రజావాణి.** సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఎంతో వరం లాంటిదని రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. గురువారం మండలం సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రానికి చెందిన అరికెల స్వామికి కు రూ.60 వేల సీఎం సహాయనిధి చెక్కును దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎం సహాయనిధి చెక్కును మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రిలో పేదలు వైద్యం కోసం ఖర్చు చేసిన డబ్బులను తిరిగి సీఎం మరో పథకం ద్వారా పొందడం పేదలకు ఆసరగా నిలుస్తుంది అన్నారు. దుబ్బాక నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని లబ్ధిదారులకు అందిస్తున్నామని. అలాగే అత్యవసర వైద్య సేవలు ఉన్నవారికి ఎల్ఓసి కూడా ప్రభుత్వం అందజేస్తుందని వారు పేర్కొన్నారు. పేదల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సిఎంఆర్ పథకం పేదలకు ఎంతో భరోసాగా నిలుస్తుందని. ఈ పథకాన్ని పేదలు సద్వినియోగం చేసుకొవాలని అన్నారు కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాయపోల్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాగన్నగారి రాజిరెడ్డి, సత్తుగారి కిష్టారెడ్డి ,ఉషనగళ్ళ స్వామి, దుడుక రాములు, తుడుం నర్సింగారావ్, దేశమంతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కొండా పుల్లమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఏప్రిల్ 02:** అడవిదేవులపల్లి మండలం ముదిమాణిక్యా గ్రామంలో మాజీ వీుజ కొండ సోమయ్యా భార్య కొండా పుల్లమ్మ ఈరోజు స్వర్గస్తులైనారు స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న నల్లమోతు సిద్ధార్థ ముదిమాణిక్యం చేరుకొని పుల్లమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారువారి వెంట దానవత్ బాలు నాయక్, బండి వెంకటేశ్వర్లు కుర్ర శీను నాగార్జున కొండలు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## బ్యాంకు కంట్రోలర్ లతో అదనపు కలెక్టర్ సమావేశం...

● జిల్లాలో ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 కు బ్యాంకులు అమలు లక్ష్యంలకు ఆమోదం.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అధ్యక్షతన గురువారం రోజు బ్యాంక్ కంట్రోలర్ అందరితో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లడుతూ ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025- 26 కు గాను బ్యాంకు ద్వారా అమలుచేయు జిల్లా లక్ష్యములను ఆమోదం పొందడం జరిగింది. బ్యాంకు ద్వారా అమలు పరచబడు పథకములకు లబ్ధిదారులను ఎంపిక చేసిన తదుపరి, వారికి బ్యాంక్ కాన్సెంట్ ఇవ్వాల్సినదిగా కోరడం జరిగినది. బ్యాంకు లోను, ఈవీ 2 వీలర్ యూనిట్ నకు 10 శాతం ఈవీ 3 వీలర్ యూనిట్ నకు 30 శాతం, సోలార్ యూనివర్సల్ పంపు కంట్రోల్ యూనిట్ నకు 40 శాతం బ్యాంకు లోను ఇవ్వవలసి ఉంటుందని తెలియజేశారు. అందుకు బ్యాంక్ కంట్రోలర్ అందరూ ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జినుకల శ్యాం సుందర్ , లీడ్ డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ మేనేజర్ వంశీ , తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఎస్బిఐ , కెనరా బ్యాంకు , యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇతర బ్యాంక్ కంట్రోలర్ లందరూ పాల్గొన్నారు.

## జల కేంద్రాన్ని ప్రారంభించిన సిద్దిపేట ట్రేనీ ఐపిఎస్ అయేషా పాతిమ



**బెజ్జంకి, ఏప్రిల్ 2 (ప్రజావాణి ):** సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న జాతర సందర్భంగా భక్తులకు టెంపుల్స్ డెవలప్మెంట్ ఫోర్స్ ఆధ్వర్యంలో వీరేశం రాంసాగర్ (ఉపసర్పంచ్),బండిరాజు యాదవ్,రాధాకృష్ణ (చికెన్ మార్కెట్),బండి ప్రశాంత్ యాదవ్ ఏర్పాటుచేసిన జల కేంద్రాన్ని సిద్దిపేట ట్రైనీ ఐపీఎస్ ఆయేషా ఫాతిమా చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సిఐ దుర్గ,బెజ్జంకి ఎస్సై సౌజన్య, ఆలయ చైర్మన్ జెల్ల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడికి నివాళులర్పించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి



**ప్రజావాణి 2** జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో అనారోగ్యంతో మరణించిన పింగిలి ప్రభాకర్ రెడ్డి పార్థివదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి మరియు జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి వారి వెంట రాష్ట్ర నాయకులు రాయరాకుల మొగిలి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాడికొండ రవికిరణ్, మండల ఉపాధ్యక్షులు రాజశేఖర్, బూత్ అధ్యక్షులు సాంబయ్య, సుధాకర్, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తాం..



**ప్రజావాణి ఏప్రిల్ 02,సూర్యాపేట :** వార్డు లో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తామని 9వ వార్డు కౌన్సిలర్ బండారు మంగమ్మ వెంకన్న అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 9వ వార్డు కమ్యూనిటీ హాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వార్డు సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో నివాసాలు లేని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు, అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గత ప్రభుత్వంలో మీరు ఎలా పని చేశారో అనేది మాకు అవసరం లేదని ఇది ప్రజా ప్రభుత్వం ఈ ప్రజా పాలనలో అధికారులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజల ఫిర్యాదులను స్వీకరిస్తూ వాటిని పరిష్కరించే దిశగా వెళ్లాలని సూచించారు.వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకొని వస్తే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, ఈదుల జానయ్య, సైదా నాయక్, నల్గొండ మణెమ్మ,పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దత్తాయిపల్లి గ్రామంలో గ్రామ సభ...

● సంక్షేమ అభివృద్ధి పథకాలను సభలో ప్రజలకు వివరించిన అదనపు కలెక్టర్.

● ఉపాధి అవకాశాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన పజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 కార్యక్రమంలో భాగంగా తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామసభకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జాతీయ గీతాలాపన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ , అభివృద్ధి పథకాల అమలు విధానంపై గ్రామ సభలో ప్రజలకు వివరించారు. ప్రజలు ప్రభుత్వ పథకాల ద్వారా ఉపాధి అవకాశాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాభివృద్ధి లో ప్రజల భాగస్వామ్యం కీలకమని తెలిపారు. వివిధ శాఖల ద్వారా ఫాలో అవుతున్న సంక్షేమ పథకాలు తీరును వివరించారు. ఈ గ్రామ సభలో గ్రామ పంచాయతీ సిబ్బంది , ఇతర అధికారులు , ప్రజా ప్రతి నిధులు , గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు లో పాల్గొన్న

● మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్

● మున్సిపల్ కమిషనర్ యండి ఆయాజ్





**జమ్మికుంట ఏప్రిల్ 2 (ప్రజావాణి):** బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ తెలంగాణ తొలిరాజు బహుజన రాజ్యాధికార పోరాట యోధుడుమొగలాయి దౌర్జన్యాలను ఎదురించి,తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఆ మహానుభావున్ని స్మరించుకుంటున్నాము పూర్వపు వరంగల్ జిల్లా, ప్రస్తుత జనగామ జిల్లా,రఘునాథపల్లి మండలం, ఖిలాషాపూర్ గ్రామంలో జన్మించాడు తండ్రి పేరు నాసగోని ధర్మన్నగౌడ్ చుట్టు పక్కల గ్రామస్తులు గౌరవంతో ధర్మన్నదొర అనేవారు తండ్రి చిన్నతనంలోనే చనిపోయాక సర్వమ్మ అతడి తల్లి అందరు అతన్ని పాపన్న గౌడ్అని పాపన్న దొర అన్ని పిలిచేవారు పాపన్న ఎల్లమ్మకు పరమ భక్తుడు అతను శివున్ని కూడా ఆరాధించేవాడు తల్లి కోరిక మేరకు గౌడ వృత్తిని స్వీకరించాడు పాపన్న గౌడ్ మొట్టమొదటి బహుజన వీరుడు బహుజన చక్రవర్తి బహుజన నాయకుడు అని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యండి ఆయాజ్ మేనేజర్ జి రాజిరెడ్డి గడ్డం దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన మాట తప్పలేదు

■ నర్సింహులపల్లిలో సర్పంచ్ హామీ అమలు.

■ వివాహానికి రూ.5016 ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్.

■ అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కుల పంపిణీ.





**రాజన్నసిరిసిల్ల, ప్రజావాణి :** సాధారణంగా గెలవడానికి ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇస్తూ గెలిచాక ఎగనం పెట్టే నాయకులు ఎందరో ఉన్నారు.నర్సింహలపల్లి గ్రామంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీని సర్పంచ్ శరణ్య -లింగారెడ్డి హామీని నెరవేర్చారు. గ్రామంలో జరిగే వివాహాలకు రూ.5016 ఆర్థిక సహాయం అందజేస్తామని చేసిన వాగ్దానం ప్రకారం,గురువారం వేల్పుల శ్రీనివాస్--తులసవ్వ దంపతుల కుమార్తె వేల్పుల వాణి వివాహానికి రూ.5016 నగదును సర్పంచ్ చెక్కపల్లి శరణ్య లింగారెడ్డి అందజేశారు.అదేవిదంగా గ్రామంలో లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కులను ఉప సర్పంచ్ వేల్పుల శరత్ చేతుల మీదుగా అందజేశారు.లబ్ధిదారులు 1, పాతూరు బాల్రెడ్డి 42600/- 2, సోమిరెడ్డి సంధ్య 48500/- 3,గోడిసేల భూమయ్య 60,000/- లను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. గ్రామంలో ఆడబిడ్డ వివాహలకు ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచుకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేల్పుల శరత్, వార్డు సభ్యులు రమేష్, బాపురెడ్డి, వాసవి, శంకరయ్య, స్వరూప, పద్మ, రాజవ్వ పాల్గొన్నారు.

## జిల్లాలో విజయవంతంగా గ్రామ, వార్డు సభల నిర్వహణ

● స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ









**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** జిల్లా వ్యాప్తంగా 571 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు, 177 మునిసిపల్ వార్డుల్లో వార్డ్ సభలు విజయవంతంగా నిర్వహించినట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో మొత్తం 571 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించగా, పట్టణ ప్రాంతాల్లో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో 60, వైరా మున్సిపాలిటీలో 20, కల్లూరులో 20, మధిరలో 22, సత్తుపల్లిలో 23, ఏదులాపురం మున్సిపాలిటీలో 32 వార్డుల్లో సభలు సజావుగా నిర్వహించామని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా సభలను రాష్ట్ర గీతంతో ప్రారంభించి, గౌరవ ముఖ్యమంత్రి వీడియో సందేశం ప్రదర్శన, వివిధ శాఖల పురోగతి వివరాలను ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు. అలాగే, ప్రభుత్వ పథకాల క్రింద లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించడం, వారి అభిప్రాయాలను స్వీకరించడం, ప్రజా ప్రతి నిధుల సందేశాలు వినిపించడం వంటి అన్ని అజెండా అంశాలను క్రమబద్ధంగా అమలు చేసినట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన గ్రామ, వార్డు సభల్లో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మొత్తం 5,201 మంది ప్రజా ప్రతినిధులు, 4,585 మంది అధికారులు, 62,943 మంది ఇతరులు పాల్గొనగా, మొత్తం 72,814 మంది సభలకు హాజరైనట్లు తెలిపారు. సత్తుపల్లి నియోజక వర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి సత్తుపల్లి మున్సిపాలిటీ 2వ, 3వ వార్డుల్లో నిర్వహించిన వార్డు సభల్లో పాల్గొన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామ పంచాయతీ లో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు.గ్రామ, వార్డు సభలు ప్రజలు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో పారదర్శకంగా నిర్వహించబడినట్లు, ప్రజల నుండి మంచి స్పందన లభించిందని, గ్రామస్థుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే దిశగా ఈ సభలు సమర్థ వేదికగా నిలుస్తాయని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నేతన్నల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



**ప్రజావాణి 2** శాయంపేట మండల కేంద్రం లో తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు నేతన్నల జీవితాల్లో వెలుగు నింపే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుంది. గ్రామసభలు విజయవంతంగా నిర్వహిం చారు. చేనేత మరియు జౌళి శాఖ ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను నేతన్న లకు వివరిస్తున్నట్లు సంచార పాలకులు విజయలక్ష్మి తెలిపారు. సంక్షేమ పథకాలు చేనేత రుణమాఫీ, పొదుపు పథకం, నేతన్న భద్రత, వేతన ప్రోత్సాహకం(నేతన్నకు భరోసా) పథకం కింద గ్రామానికి చెందిన 97 మంది కార్మికులకు 325500/-నగదు ప్రోత్సాహం అందించారు. చేనే త కార్మికుల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం రూపకల్ప నకు అమలు చేస్తుంది. అర్హు లైనవారు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు విజయలక్ష్మి, ఎంపీడీవో ఫణిచంద్ర, రమేష్ గ్రామ సర్పంచ్ చింతల ఉమా-రవిపాల్, చేనేత సహ కార కార్మికులు, మహి ళలు ప్రజలు అధిక మొత్తంలో పాల్గొన్నారు

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# ఇటీవలి కాలంలో వార్డ్ సభను ఒక వ్యక్తి ఇంటి వద్ద నిర్వహించడం అనేది పూర్తిగా ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన చర్యగా మారింది

- వార్డు సభలా కుటుంబ సభలా
- సమస్యలను నేరుగా ప్రజాప్రతినిధులు అధికారుల ముందుంచే అవకాశం
- బిజెపి పొనగంటి రవి



**జమ్మికుంట ఏప్రిల్ 2 (ప్రజావాణి):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని తొమ్మిదవ వార్డ్ సభ అనేది ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత ముఖ్యమైన వేదికఈ వేదిక ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా ప్రజాప్రతినిధులు అధికారుల ముందుంచే అవకాశం కలుగుతుందికానీ ఇటీవలి కాలంలో వార్డ్ సభను ఒక వ్యక్తి ఇంటి వద్ద నిర్వహించడం అనేది పూర్తిగా ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన చర్యగా మారిందిఒక వ్యక్తి ఇంటి వద్ద సభ నిర్వహించడం వల్ల అన్ని వర్గాల ప్రజలకు సమానంగా హాజరు కావడం సాధ్యం కాదుముఖ్యంగా మహిళలు, వృద్ధులు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలు ఇలాంటి ప్రైవేట్ ప్రదేశాలకు రావడానికి సంకోచిస్తారుదీనివల్ల వార్డ్ సభ యొక్క అసలు ఉద్దేశ్యం నెరవేరదుప్రజలకు సంబంధించిన అంశాలు చర్చించే సభను పారదర్శకంగా, అందరికీ అందుబాటులో ఉండే పబ్లిక్ ప్రదేశాల్లో నిర్వహించడం అత్యవసరంకానీ కొంతమంది తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం సభలను ఇంటి వద్ద నిర్వహించడం ద్వారా ప్రజల హక్కులను కించపరుస్తున్నారు

# బాల్య వివాహాల అంతం అందరి బాధ్యత కావాలి



**ఐరాల ఏప్రిల్ 2 ప్రజావాణి :** ఐరాల మండలంలోని వైయస్ గేట్ సంత ఆవరణములో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మరియు మహిళా భివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు మరియు కౌమార,గర్భాల నివారణ, పై కళాజాత ఆధారిత సాంస్కృతి అవగాహన కార్యక్రమమును ఆశ సంస్థ కళాబృందం చే పాటల రూపంలో ప్రజలకు అవగాహన కలిగే విధంగా బాల్య వివాహాల పైన ప్రధానమైన అంశాలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వైయస్ గేటు నందు గురువారం సాయంత్రం ఆశా కళాబృందం చే ప్రజలను చైతన్య పరుస్తూ బాల్య వివాహాల ను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకొని కృషి చేయాలని, తెలిపారు. అనంతరం బాల్య వివాహరహిత పైన పలు చైతన్య పాటలు పాడి వినిపించారు. అనంతరం ఐ సి డి ఎస్, సి డి పి ఓ నిర్మల మాట్లాడుతూ బాల్యం అమూల్యమైన దశ అని పేర్కొన్నారు. బాల్య వివాహాలు పిల్లల చదువు, ఆరోగ్యం, శారీరక, మానసిక, అభివృద్ధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని తెలియజేశారు. చదువు మధ్యలో ఆగిపోవడం వల్ల జీవితాంతం ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతుందని బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేసి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. బాలికల ఉచిత విద్యను ప్రోత్సహిస్తూ ఉచిత విద్యను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. బాల్య వివాహాలేని రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ ను తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని తెలియ జేశారు. మరియు ఆశా కళాబృందం బాల్య వివాహాల పైన పలు చైతన్య గీతాలను ఆలపించి ప్రజలను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ నిర్మల, మరియు సిబ్బందులు, కళాబృందం జానపద కళాకారులు కలకట రెడ్డప్ప, అనంత కుమార్,పార్థసారథి,గుర్రప్ప,సుబ్రహ్మణ్యం,తదితరులు పాల్గొన్నారు

# సిరిసేడు గ్రామంలో ప్రత్యేక గ్రామసభ ప్రభుత్వ పథకాలపై అవగాహన

- 100 రోజుల పాలనలో సైడ్ డ్రైనేజీ, బస్టాండ్, మరుగుదొడ్ల నిర్మాణం
- రానున్న రోజుల్లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం
- సర్పంచ్ రేనుకుంట్ల శ్యామల కుమార్







**జమ్మికుంట ఏప్రిల్ 02 (ప్రజావాణి):** ఇల్లందకుంట మండలం సిరిసేడు లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా తీసుకున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ రేణికుంట్ల శ్యామల కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారుతెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ అనే గీతం ఆలపించి తదుపరి ముఖ్యమంత్రి సందేశం గ్రామస్తులకు చూపించారు.. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని ఆయా శాఖల పనుల వివరాలు తెలిపారు. అనంతరం సర్పంచ్ రేణికుంట్ల శ్యామల కుమార్. మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్రూం.గృహజ్యోతి, చేయుత పెన్షన్స్, మహాలక్ష్మీ పథకములో భాగంగా గ్యాస్ సిలెండర్ సబ్సిడి, తడి - పొడి చెత్త వేరు చేయడం, పరిసరాల పరి శుభ్రత, ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కల్పించారు. వేసవి నేపథ్యంలో మంచినీటిని వృదా చేయకుండా చూడడం ఇతర అంశాలపై సూచించారు 100 రోజుల పాలనలో సైడ్ డ్రైనేజీ, బస్టాండ్, వాష్ రూమ్స్ నిర్మాణం : సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన 100 రోజులలో గ్రామ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్నామని శ్యామల తెలిపారు. ఎస్సీ కాలనీలో సైడ్ డ్రైనేజీ గత 25 సంవత్సరాలుగా పరిష్కారం కానటువంటి డ్రైనేజీని పూర్తిచేశామన్నారు.. ఎస్సీ కాలనీలో ఉన్న ప్రైమరీ స్కూల్ కి ప్రహరీ గోడ నిర్మించామని తెలిపారు. ప్రజల సౌకర్యం కోసం ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా సిరిసేడు కి చెందిన గన్ను సంపత్ సహకారంతో బస్టాండ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.. ఆదివారం వారసంత కు వచ్చేటువంటి మహిళలను దృష్టిలో పెట్టుకొని బస్టాండ్ లో మరుగుదొడ్ల నిర్మాణం చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించనున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామంలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రతి నిరుపేదకు అర్హునికి అందే విధంగా పారదర్శకంగా పరిపాలన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు రెడ్డి సారంగం అమ్మ గోని రమేష్ వరలక్ష్మి కాశమల శ్రీలేఖ అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భూభారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ అంకిత్.







**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 02):** జిల్లాలో భూసంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, భూభారతి కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి పెండింగ్ దరఖాస్తులపై పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో సుదూర ప్రాంతాల నుంచి భూ సమస్యలపై అధిక సంఖ్యలో ఫిర్యాదులు అందుతున్నాయని, వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంచి ప్రతి సమస్యను ప్రాధాన్యంగా పరిష్కరించాలని ఆదేశించారు.

ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను బీఎల్ఓల వారీగా, మండలాల వారీగా విభజించి సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని, ప్రతి బీఎల్ఓకు లక్ష్యాలను నిర్దేశించి సమయానికి పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. జనగణనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి, తహసీల్దారుల ఐడీ క్రియేషన్‌ను వేగవంతం చేయాలని, జనగణన పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించాలని సూచించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై వస్తున్న ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకుని, ఇసుక రీచ్‌ల నిర్వహణపై తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుక రీచ్‌లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని, ఇప్పటి వరకు నమోదు చేసిన కేసుల వివరాలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో అభివృద్ధి పనులకు సంబంధించి భూసేకరణ పురోగతి, పెండింగ్ కోర్టు కేసులపై కూడా సమగ్ర సమాచారం కోరారు.వచ్చే వారంలో జిల్లా లోని అందరు తహసీల్దారులతో భూభారతి, ప్రజావాణి దరఖాస్తులు, ఎస్ఐఆర్ మ్యాపింగ్, జనగణన, భూసేకరణ తదితర అంశాలపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. ఇందుకు అవసరమైన పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశం లో సిపిఓ సంజీవరావు, ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్,ఈ సెక్షన్ సూపర్డెంట్ స్వర్ణలత, ఏడి మైన్స్ దినేష్, భూసేకరణ అధికారి యాసిన్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్ లు నేరుగా లబ్ధిదారులకు అందజేత

- వార్డ్ కౌన్సిలర్ విభూది మహేశ్వరి 9వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చీర్ల ఆంజనేయులు





**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :** వనపర్తి మున్సిపాలిటీ 9వ వార్డ్ లో ఎమ్మెల్యే తుడి రెడ్డి సహకారంతో సిఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కులు నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేసిన వార్డ్ కౌన్సిలర్ 9వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చీర్ల ఆంజనేయులు లబ్ధిదారుల పేరు చీర్ల అక్కమ్మ భర్త చంద్రయ్య సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ తొమ్మిదో వార్డ్ అధ్యక్షులు మన్యంకొండ 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు,చీర్ల రాములు తదితరులు పాల్గొన్నారు

# హనుమాన్ వ్యాయామశాలలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు ...





**ప్రజావాణి ఏప్రిల్: 2 కామారెడ్డి జిల్లా ప్రతినిధి:** హనుమాన్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహణ ఈరోజు స్థానిక హనుమాన్ వ్యాయామశాలలో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా వ్యాయామశాల సభ్యులు కాషాయ దుపట్టాలు ధరించి ఐక్యంగా పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ప్రసాదం పంపిణీ చేశారు.ఇందులో వయమశాల సీనియర్ సభ్యులు .గౌరేని లక్ష్మణ్ . దువ్వాళ రమేష్ .జంగిటి నరేష్ .పుట్ట భాస్కర్ ..చెన్నం నరసింహులు.పాల గంగాధర్ .కడం శ్రీకాంత్ .పిట్ల అనిల్ కుమార్ .మహేందర్ రెడ్డి. లింగం . దేవరాజ్ .సంగారెడ్డి .తదితర సభ్యులు పాల్గొని హనుమంతునిచిన్నం జయజయధ్వానాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తి పారవశ్యంలో విజయవంతంగా ముగిసింది.

# అంబేద్కర్ జయంతి నుండి దుబ్బ పల్లి లో మద్యం గంజాయి బందు.

- సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి నరేష్ రావు.





**దుబ్బ పల్లి. మన ప్రజావాణి.** మంథని మండలం దుబ్బ పల్లి గ్రామంలో ఈరోజు గ్రామ సభ జరిగింది ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సర్పంచ్ ఎరవెల్లి కృష్ణవేణి నరేష్ రావు గారి అధ్యక్షతనలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించుట మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉచిత కరెంటు ఇందిరమ్మఇండ్లు డ్రైనేజీ రోడ్ల గురించి వివరించెను ముఖ్యంగా గ్రామంలో మహిళలు మద్యం గంజాయి బందు చేయాలని దీనివల్ల మా సంసారాలు నాశనం అవుతున్నాయని మేము రోడ్డు మీద పడుతున్నామని మహిళలు సర్పంచ్ గారు చెబుతూ తమ గోడు విన్నవించుకున్నారు ఆమె దానికి స్పందిస్తూ అంబేద్కర్ జయంతి నుండి గ్రామంలో మందు బందు చేయాలని గంజాయి కూడా బందు చేయాలని ఒకవేళ మందు అమ్మితే 50 వేల రూపాయలు జరిమానా విధిస్తామని వారిని పట్టించిన వాళ్లకు ఐదు వేల రూపాయలు బహుమతి ఇస్తామని గ్రామ సభలో తీర్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సుధీర్ గ్రామ కార్యదర్శి శ్రావణి ఉప సర్పంచ్ గ్రామ వార్డు సభ్యులు మహిళా గ్రూపు వాళ్ళు పాల్గొన్నారు

# రాయపోల్ మండలంలోని గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలు



**రాయపోల్ ఏప్రిల్ 2 ప్రజావాణి:** రాయపోల్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో 99 రోజుల ప్రణాళి క లో భాగంగా గురువారం గ్రామసభలను ఘనం గా నిర్వహించారు. ప్రతి గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో గ్రామ అభి.వృద్ధి, ప్రజా సమస్యలు, సంక్షేమ పథకాల అమ లు వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్యుత్ వంటి ప్రాథమిక సదుపాయాల మెరుగు దలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వెల్లడించారు.గ్రామ ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేసే వేదికగా గ్రామసభలు ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటా మని అధి కారులు హామీ ఇచ్చారు.అలాగే గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రజల సహకారంతోనే గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయని అభిప్రాయపడ్డారు.ఈ గ్రామసభల్లో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలు, అభిప్రాయాలను వెల్లడించారు. వాటిని అధికారులు నమోదు చేసి దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్,ఎంపిఓ శివకుమార్, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని వారికి సొంతింటి కల నెర వేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే తుడిమేగారెడ్డి



**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా** :ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు హాజరైన ఎమ్మెల్యే సొంత ఇల్లు లేని తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన లబ్ధిదారులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గురువారం గోపాల్పేట, ఏదుల మండలాలలోని పలువురి ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు హాజరై దంపతులకు నూతన వస్త్రాలను అందజేశారు గోపాల్పేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన కుమ్మరి నాగమ్మ నరసింహ ఇందిరమ్మ ఇంటికి గృహప్రవేశానికి హాజరై దంపతులకు నూతన వస్త్రాలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఏదుల మండల కేంద్రానికి చెందిన మొగిలి మన్నెమ్మ బాలస్వామి కొమ్ము ఈశ్వరమ్మ మల్లయ్య ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాలకు హాజరై దంపతులకు నూతన వస్త్రాలనుఅందించారుచీర్కపల్లి గ్రామంలో ఎనిమిది నూతన గృహప్రవేశాలకు ఎమ్మెల్యే మేఘారెడ్డి హాజరై దంపతులకు నూతన వస్త్రాలను అందించారు 1. ఎనుముల పద్మ భర్త,ఎనుముల మల్లయ్ 2)జమ్మిజ్యోతి భర్త లక్ష్మయ్య 3)గడిగోపుల లక్ష్మి భర్త శ్రీ రాములు 4)దొడ్ల లక్ష్మ భర్త మైబుస్ 5)బంకల చెన్నమ్మ భర్త రాములు 6)ఎండి చాంద్ పాషా తండ్రి బాస్ మియా 7)తలారి చెన్నమ్ భర్త రాములు 8) తలారి సునీత తండ్రి అశన్న కుటుంబాలకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నూతన వస్త్రాలను అందించి అభినందనలు తెలియజేశారు

## ప్రజాపాలన కార్యక్రమంపై నిజాలు అపోహాలకు చెక్ కౌన్సిలర్ పొనగంటి రాము



**జమ్మికుంట ఏప్రిల్ 2 (ప్రజావాణి):**జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంపై కొంతమంది వ్యక్తులు కావాలనే తప్పుదారి పట్టించే ప్రచారం చేస్తున్నారు. దీనిపై నిజమైన విషయాలను ప్రజలకు తెలియజేయడం అవసరం ప్రజాపాలన కార్యక్రమం సాధారణంగా ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించాల్సి ఉన్నా, ఆ సమయంలో పాఠశాలలో తరగతులు జరుగుతున్నాయి. విద్యార్థులకు ఎలాంటి అంతరాయం కలగకూడదనే ఉద్దేశంతో పొనగంటి రాము తన స్వగృహంలో కార్యక్రమాన్ని నిర్వహించారు ఇది పూర్తిగా ప్రజల సౌకర్యం విద్యార్థుల ప్రయోజనం దృష్టిలో ఉంచుకుని తీసుకున్న నిర్ణయంఈ కార్యక్రమంలో ఎలాంటి వ్యక్తిగత లేదా రాజకీయ ప్రయోజనం లేదు రాము కేవలం ప్రజాపాలన పథకాల ప్రయోజనాలు, ప్రజలకు అందే లాభాలు గురించి మాత్రమే వివరించారు. ఎటువంటి పార్టీ ప్రచారం లేదా ఇతర రాజకీయ అంశాలు ప్రస్తావించలేదు.అదేవిధంగా జమ్మికుంటలో ఇతర కాంగ్రెస్ నాయకులు కూడా ప్రజల సౌకర్యార్థం ఇలాంటి కార్యక్రమాలను తమ ఇళ్ల వద్ద నిర్వహించిన సందర్భాలు ఉన్నాయి. అయినప్పటికీ, కేవలం పొనగంటి రాము ని లక్ష్యంగా చేసుకుని కొందరు అనవసరంగా విమర్శలు చేయడం సరైంది కాదు.ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పారదర్శకంగా పనిచేస్తున్న నాయకుడు పొనగంటి రాము గారు ఎల్లప్పుడూ ప్రజల మధ్యే ఉంటారు. అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని మనవిరాము పొనగంటి

## ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



**మందమర్రి( మన ప్రజావాణి) ఏప్రిల్: 2** ప్రజా సమస్యల పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను చేపట్టడం జరిగిందని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని అన్ని వార్డులలో గ్రామసభ నిర్వహించి, ప్రజల నుండి సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 7వ వార్డులో నిర్వహించిన కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు హాజరై, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కమీషనర్ రాజలింగు మాట్లాడుతూ, ఆరోగ్యం, విద్య, ఉద్యోగం, వ్యవసాయం, మౌలిక సదుపాయాల అమలు విధానం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఏ రఘురాం, మహిళ సమాఖ్య ఓబి లావణ్య, ఆశ కార్యకర్త శ్రీలత, కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జ్ ఎండి పాషా, నాయకులు గుడ్ల రమేష్, బత్తుల సరిత, గుగ్గిళ్ళ రాజేశ్వరి, సామెల్, రామ్ రాజేష్, విద్యాసాగర్, రేగుల శ్రీనివాస్, బండి రవి లు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కళాకారుడు జహంగీర్ మృతి తీరని లోటు

- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్



**రాయపోల్ ఏప్రిల్ 2( ప్రజావాణి:**ప్రజా ఉద్యమాలకు తన జీవితాన్నే అంకితం చేసిన ప్రజా కళాకారుడు తుర్కపల్లి జహంగీర్ అకాల మరణం సమాజానికి తీరని లోటని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్, సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్, రజక సంఘం రాష్ట్ర నాయకులు ముత్యాల నర్సింలు, సోషల్ రిఫార్మేషన్ కోశాధికారి మహమ్మద్ ఉమర్, పుట్ట రాజు అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో ప్రజా కళాకారుడు మహమ్మద్ జహంగీర్ పార్థివదేహానికి నివాళి అర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం తన కళను ఆయుధంగా మలుచుకుని జీవితాంతం పోరాడిన అరుదైన వ్యక్తిత్వం జహంగీర్ దని కొనియాడారు.దోపిడి, పీడనలేని సమసమాజ నిర్మాణం లక్ష్యంగా పెట్టుకుని తన ఆటపాటల ద్వారా ప్రజల్లో చైతన్యం రగిలించిన మహోన్నత కళాకారుడు జాంగిర్ అని ఆయన గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో తిరుగుతూ ప్రజా సమస్యలను వెలికి తీసి, వాటి పరిష్కారానికి కళారూపాల ద్వారా అవగాహన కల్పించడంలో ఆయన చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు.నిత్య నిర్బంధ పరిస్థితులు ఎదురైనా వెనకడుగు వేయకుండా ప్రజల గొంతుకగా నిలిచి, అన్యాయాలకు వ్యతిరేకంగా గళమెత్తిన ధైర్యవంతుడు జహంగీర్ అని అన్నారు. ముఖ్యంగా మలిదశ తెలంగాణ ఉద్యమ సమయంలో గజ్వేల్ ప్రాంతంలో ఆయన పోషించిన పాత్ర అత్యంత కీలకమైందని, ఉద్యమానికి ఊపిరి పోసేలా పనిచేశాడని తెలిపారు. జహంగీర్ ఆత్మీయతకు మారుపేరుగా నిలిచాడని, ఎవరైనా సహాయం కోరితే ముందుండే సహజ స్వభావం ఆయనదని స్మరించుకున్నారు. ఆయన మృతి కేవలం ఒక కళాకారుడి కోల్పోవడం మాత్రమే కాకుండా, ప్రజా ఉద్యమాలకు అంకితమైన గొంతుకను కోల్పోవడమని పేర్కొన్నారు. జహంగీర్ మృతి పట్ల ఘన నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. వారి కుటుంబానికి సమాజమంతా అండగా ఉండాలని పేర్కొన్నారు.

# వరకట్నం కేసు లో ముగ్గురికి జీవిత ఖైదు

- అదనపు కట్నం కావాలని వేధించిన కుటుంబ సభ్యులు.
- శిక్షల తోనే సమాజంలో మార్పు సాధ్యం.ఎస్పీ
- వరకట్నం వేధింపులతో హత్యకు దారి తీసిన రుద్రంగి మండలంలో ఘటన.



**రాజన్న సిరిసిల్ల, ప్రజావాణి :**వరకట్నం వేధింపులు చివరకు హత్యకు దారి తీసిన దారుణ ఘటనలో భర్తతో పాటు మరో ఇద్దరికి కోర్టు జీవిత ఖైదు విధించింది. రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీరజ గురువారం తీర్పు వెలువరించారు.

**ఘటన వివరాలు...**

రుద్రంగి గ్రామానికి చెందిన ఏనుగందుల రాజయ్య తన కుమార్తె హేమలత (పద్మ)ను సింగారపు జనార్ధన్‌కు కట్నం, కానుకలతో వివాహం చేశారు. వివాహం జరిగిన కొద్దికాలానికే అదనపు కట్నం కోసం భర్త జనార్ధన్‌తో పాటు కుటుంబ సభ్యులు శారద, సాగర్, దివ్య కలిసి హేమలతను వేధించడం ప్రారంభించారు. గ్రామ పెద్దల సమక్షంలో పంచాయితీ జరిగిన తరువాత కూడా వేధింపులు ఆగలేదు. 03-04-2018న మళ్లీ కట్నం విషయంలో గొడవ చెలరేగగా, నలుగురు కలిసి హేమలతను రోకలి బండతో తలపై కొట్టి హత్య చేశారు.

**కేసు పురోగతి..**

మృతురాలి తమ్ముడు సతీష్ ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ విద్యాసాగర్ కేసు నమోదు చేశారు. అనంతరం డీఎస్పీ వెంకటరమణ ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరఫున పీపీ పెంట శ్రీనివాస్ వాదించగా, పోలీసులు సమర్పించిన ఆధారాలు, 19 మంది సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించిన కోర్టు ముగ్గురు నిందితులకు జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి రూ. 2000 జరిమానా విధించింది.

మైనర్ అయిన నిందితురాలు దివ్యపై కేసు ప్రస్తుతం జువెనైల్ కోర్టులో కొనసాగుతోంది.

**ఎస్పీ మాట్లాడుతూ**

“నేరం చేసిన వారు ఎవరూ తప్పించుకోలేరు. వరకట్నం తేవాలని ఎవరైనా వేధింపులకు గురి చేస్తే తక్షణమే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు.కఠిన శిక్షల ద్వారానే సమాజంలో మార్పు వస్తుంది” అని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కేసులో కృషి చేసిన పీపీలు, పోలీస్ అధికారులు, కోర్ట్ సిబ్బందిని ఆయన అభినందించారు.

# చలివేంద్రం ప్రారంభించిన బండి సదానందం యాదవ్

- కాకా వెంకటస్వామి జ్ఞాపకార్థం

**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 2:**మందమర్రి పాత బస్టాండ్ ఏరియాలో చలివేంద్రం ప్రారంభించిన అఖిల భారత యాదవ సంఘం నాయకులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బండి సదానంద యాదవ్. మందమర్రి పాత బస్టాండ్ లో ఉచిత చలివేంద్రాన్ని యాదవ సంఘం నాయకుడు బండి సదానంద యాదవ్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా బండి సదానంద యాదవ్ మాట్లాడుతూ స్వర్గీయ కాకా వెంకటస్వామి జ్ఞాపకార్థం మందమర్రి పాత బస్టాండ్ చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. చెన్నూరు శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని, అందులో భాగంగానే ఈరోజు స్వర్గీయ కాకా వెంకట్ స్వామి జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు.






ఈ కార్యక్రమంలో బత్తుల తిరుపతి, నాగుల దుర్గయ్య, తోట నరహరి, రామస్వామి, ఆర్ రామ్ రెడ్డి, ఆటో యూనియన్ రామిరెడ్డి, తోటరాజు తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ అయ్యప్ప స్వామి దేవాలయానికి ఇన్స్పిరేషన్ వరల్డ్ రికార్డ్

- సామాజిసేవ, సమాజ ప్రభావములో శ్రేష్టత అంశంలో అవార్డు

**మేడిపల్లి ఏప్రిల్ 02(మన ప్రజావాణి)**మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ లో శ్రీ అయ్యప్ప జన్మదిన సందర్భంగా మహాపూడి పూజ ఫౌండర్, ధర్మకర్త పూజల మహేష్ బాబు,చైర్మన్ డాక్టర్ రంజిత్ పూజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 2008వ సంవత్సరంలో నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం అంచలంచలుగా అభివృద్ధి చెందుతూ అయ్యప్ప స్వామి కృప కటాక్షాలు భక్తులకు ఎల్లవేళలా అందిస్తుంది. ఈ అయ్యప్ప దేవాలయం అన్నదానము,సామాజిక సేవ,సమాజ ప్రభావంలో శ్రేష్ఠత అనే అంశంపై ప్రపంచ రికార్డు నెలకొల్పి, సమాజ సేవ పట్ల అసాధారణమైన కరుణ,అంకితభావాన్ని ప్రదర్శించినందుకు గుర్తింపుగా పురస్కారాన్ని పొందింది.ఈ సందర్భంగా ఆలయ పెద్దలు మాట్లాడు “ఇన్స్పిరేషన్ వరల్డ్ రికార్డ్ హోల్డర్”గా మేము అధికారికంగా ప్రకటిస్తున్నాము. ఈ ధృవపత్రం 22 మార్చి 2026న జారీ చేయబడింది. అభిరుచి వారసత్వంగా మారే చోటే స్ఫూర్తిగా నిలుస్తుందని అవార్డు రావడం ద్వారా బాధ్యతలు పెరిగాయని భక్తులకు సేవ చేయడము అదృష్టంగా భావిస్తున్నామని, భగవంతుని కృప వల్ల అవార్డు రావడం దేవాలయానికి మాకు ఎంతో గర్వకారంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సేవక్స్, మెంబర్స్ సొన్నతి గిరి ప్రసాద్,సురేష్ కుమార్, బ్రీడర్ ఈశ్వర్ రెడ్డి,డి రాజేష్,నిరంజన్,సందీప్ రెడ్డి,తులసి కుమార్, ఆనంద్,వెంకటేష్,సాయి తేజ,పూజారులు శివభూషణ్ మిశ్రా, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# నాసా పోటీల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభకు ప్రపంచ గుర్తింపు

- స్పేస్ సెటిల్మెంట్ పోటీల్లో బోడుప్పల్ పాఠశాలకు రెండో బహుమతి

**మేడిపల్లి ఏప్రిల్ 02( మన ప్రజావాణి)**అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన ప్రతిష్టాత్మక స్పేస్ సెటిల్మెంట్ పోటీల్లో బోడుప్పల్ లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి ప్రపంచ స్థాయిలో రెండో బహుమతిని సాధించారు.అమెరికాలో జరిగిన అంతర్జాతీయ కాన్ఫరెన్స్ సందర్భంగా.ఎన్ ఏ ఎస్ ఏ (జాతీయ వాయుమండల,అంతరిక్ష పరిపాలన) (జాతీయ అంతరిక్ష సమాఖ్య) సంయుక్తంగా ఈ స్పేస్ సెటిల్మెంట్ పోటీలను నిర్వహించాయి.ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో భారతదేశానికి చెందిన శ్రీ చైతన్య విద్యా సంస్థలు అత్యధిక ప్రాజెక్టులతో పాల్గొని ప్రపంచ రికార్డు సృష్టించడం విశేషం.ఈ పోటీల్లో భాగంగా బోడుప్పల్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ ప్రపంచవ్యాప్తంగా రెండో స్థానాన్ని సాధించి సంస్థకు, దేశానికి గౌరవం తీసుకొచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఏ.రాజేందర్ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్య అందించడం లో శ్రీ చైతన్య ఎప్పటికప్పుడు ముందంజలో ఉందన్నారు. మారుతున్న విద్యా విధానానికి అనుగుణంగా విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయ బృందం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు.విద్యార్థుల విజయాన్ని పురస్కరించుకుని పాఠశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం రెహమాన్ అలీ,అకాడమిక్ కోఆర్డినేటర్ డి.రమేష్,డీన్ ఆర్.దీపక్,సి-ఇంచార్జ్ నరేష్, నాసా ఇంచార్జ్ భవాని, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.విజేతలకు మరియు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.



# ట్రైనీ కలెక్టర్ కు ఘన వీడ్కోలు

- శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ వీడ్కోలు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో

**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 02):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సంవత్సర కాలం పాటు శిక్షణ కలెక్టర్‌గా విధులు నిర్వహించిన సౌరబ్ శర్మ శిక్షణ పూర్తిచేసుకుని వెళ్తున్న సందర్భంగా గురువారం రోజు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటిడిఏ పీవో రాహుల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ శిక్షణ కాలంలో సౌరబ్ శర్మ పరిపాలనా పనితీరులో చూపిన నిబద్ధత, కృషి ప్రశంసనీయమని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుదనం కనబరిచారని తెలిపారు. తాను కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా శిక్షణలో ఉన్న సమయంలో పొందిన అనుభవాలను పంచుకుంటూ, తన వద్ద పనిచేసిన అటెండర్ నుండి మర్యాద, గౌరవం వంటి విలువలను నేర్చుకున్నానని తెలిపారు.దివ్యాంగుల విద్యార్థుల కోసం పాఠశాల నిర్మాణానికి సౌరబ్ శర్మ రూపొందించిన ప్రత్యేక డిజైన్ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిందని, ఆయన సృజనాత్మకతను అభినందించారు. ఐటిడిఏ పీవో రాహుల్ మాట్లాడుతూ వైవిధ్యమైన జిల్లాలో శిక్షణ పొందిన సౌరబ్ శర్మ ఎంతో అనుభవం సంతరించుకున్నారని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకుని ఢిల్లీ నీతి ఆయోగ్‌లో ఆరు నెలల శిక్షణ కోసం వెళ్తున్నారని చెప్పారు. జిల్లాలో సికిల్ సెల్ అనీమియా సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి, గిరిజన ప్రాంతాల్లోని పిల్లలకు పరీక్షలు నిర్వహించడంలో ఆయన ప్రత్యేక చొరవ తీసుకున్నారని వివరించారు. అలాగే, సికిల్ సెల్ అనీమియాపై ప్రత్యేక ప్రాజెక్ట్ రూపొందించి సమర్పించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో శిక్షణ పూర్తి చేసుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుత జిల్లా కలెక్టర్ అంకిత్, పూర్వ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మార్గదర్శకత్వం, అన్ని శాఖల అధికారుల సహకారంతోనే విజయవంతంగా శిక్షణ పూర్తి చేయగలిగానని తెలిపారు. ఈ జిల్లాలో శిక్షణ కాలంలో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల గురించి తెలుసుకునే అవకాశం లభించిందని అన్నారు. సౌరబ్ శర్మ ఒక కష్టపడి పనిచేసే అధికారి అని, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ వినయంతో వ్యవహరిస్తారని అధికారులు కొనియాడారు. భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం అధికారులు శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ఆర్డీవో మధు, సిపిఓ సంజీవరావు, ఏవో అనంత రామకృష్ణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.








## ప్రవైట్ ఓబీ కంపెనీల్లో

# కార్మికుల బతుకులు బుగ్గిపాలు

- ఉద్యోగ,ఆరోగ్య,రక్షణ భద్రత కరువు.
- వేదింపులు,అణిచివేత ధోరణితో ఆందోళనలో కార్మికులు.
- సరైన వేతనాలు లేక కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితి.
- ప్రవైట్ కంపెనీల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని వేడుకోలు.
- ప్రభుత్వం ప్రవైట్ కంపెనీలపై దృష్టి సారించాలి.









**రామగుండం ప్రతినిధి, మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 02**

తెలంగాణలో తెలంగాణ రాష్ట్రానికే తలమానికంగా కొంగుబంగారంగా నిలుస్తున్నటువంటి సింగరేణి వ్యవస్థలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఓబీ పనులు నిర్వహిస్తున్నటువంటి ఇతర రాష్ట్రాల కంపెనీల వల్ల స్థానిక కంపెనీలో పనిచేస్తున్నటువంటి జిఎం, మేనేజర్ల వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఓబీ పనులు నిర్వహిస్తున్నటువంటి కంపెనీలలో భూములు పోగొట్టుకొని ఉపాధి కోల్పోయి,బతుకు జీవుడా అంటూ ఉద్యోగాలు చేస్తున్న ప్రభావిత గ్రామాల కార్మికుల కష్టాలు వర్ణాతీతం.ఓబి పనులు నిర్వహిస్తున్నటువంటి కంపెనీ పనులు ప్రారంభించిన నాటి నుండి కాలపరిమితి ముగిసే వరకు కార్మికులను అణిచివేత ధోరణి ప్రవర్తిస్తున్నారు. చాలీచాలని జీతాలతో ఉద్యోగ,ఆరోగ్య భద్రత లేక అలవెన్సులు లేక కార్మికులు అష్ట కష్టాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి,ప్రస్తుత పోటీ ప్రపంచంలో పోటీ తత్వంతో ఎలాగైనా టెండర్లు దక్కించుకోవాలని ఉద్దేశంతో తక్కువ ధరలకే టెండర్లు వేసి ఆ భారాన్ని కార్మికుల మీద రుద్దుతూ శ్రమ దోపిడీ చేస్తూ ఉద్యోగ,ఆరోగ్య భద్రత కల్పించకుండా వాహన మరమ్మతులు మరిచి కార్మికులకు దక్కాల్సిన హక్కులను కాలరాస్తూ కార్మికులను కట్టు బానిసలుగా చూస్తున్న ఇతర రాష్ట్రాల ప్రైవేట్ ఓబి యాజమాన్యాలు,స్థానిక మేనేజర్లు ఓబీ పనులు నిర్వహిస్తున్న కంపెనీలు ఆయా కంపెనీలో జరుగుతున్న అరాచకాలపై ప్రశ్నించిన కార్మికులనే లక్ష్యంగా పెట్టుకొని ఉద్యోగం నుండి తీసేస్తూ నెలలకు నెలలుగా కంపెనీ చుట్టూ తిప్పించుకుంటూ వేధిస్తున్న వైనం,సరైన వాహన మరమ్మతులు సరైన మిషనరీ లేక సరైన సమయంలో వేతనాలు లేక రాక ఉద్యోగ భద్రత,రక్షణ లేక,ఆరోగ్య భద్రత లేక,అనారోగ్యాలతో సతమతమవుతూ ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి కార్మికులది,కార్మికుల రక్షణ బాగోగులు చూడాల్సిన సింగరేణి యాజమాన్యం తమకేమి తెలియదు అన్నట్లుగా చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నాయి,ఒకవేళ సింగరేణి యాజమాన్యం ప్రవైట్ ఓబీ కంపెనీలపై దృష్టి సారించి నివారించే ప్రయత్నం చేసిన సింగరేణి పై స్థాయి అధికారులతో ఆదేశాలతో ఏమి చేయలేని నిస్సహాయ పరిస్థితి,కార్మికులకు అండగా కార్మిక చట్టాలు తెలిసినటువంటి ట్రేడ్ యూనియన్ లను తమ అధికార బలంతో,డబ్బు సంచులతో బెదిరింపులతో నయానా భయాన కార్మిక సంఘాలను కనుమరుగు చేసి తాము ఆడింది ఆటగా పాడిందే పాటగా మూడు పువ్వులు ఆరుకాయలుగా విరాజిల్లుతున్నారు.ఈ యొక్క కంపెనీలలో ఉద్యోగం చేయాలన్న కావాలన్నా ప్రశ్నించకూడదు అలాగే జీతాలు,భోజనం సరిగ్గా లేకున్న,మరమ్మతులు చేయకున్నా వాహనాలను నడుపుతూ లాభాలు తీసుకురావాలి కానీ హక్కులు అరాచకాలను ప్రశ్నించే కార్మికులను,కార్మికులను చైతన్య పరిచి ప్రశ్నించే వారిని అనేక వేధింపులకు గురిచేస్తూ ఇబ్బందులపాలు చేస్తున్నారు.ఇలా చెప్పుకుంటూ పోతే ప్రైవేట్ యాజమాన్యాల ఆగడాలు అరాచకాలు,వేధింపులు, కోకొల్లలు,తెలంగాణలో సింగరేణి వ్యవస్థలో పని చేస్తున్న పర్మినెంట్ కార్మికులకు ఎనిమిది గంటల పని దినానికి లక్షల్లో జీతాలు అనేక అలవెన్సులు,ఉద్యోగ భద్రత,ఆరోగ్య భద్రత కానీ అదే సింగరేణి వ్యవస్థలో పనిచేస్తున్నటువంటి ప్రవేట్ ఓబి కాంట్రాక్టు కార్మికుల పని అదే ఎనిమిది గంటలైనా చేస్తున్న పని అదే అయిన కార్మికులకు వేలల్లో జీతాలు ఇదెక్కడి న్యాయమని కార్మికులు వాపోతున్నారు. కట్టు బానిసల్లా పని చేయించుకుంటున్న కార్మికులకు చాలీచాలని జీతాలు,ప్రస్తుత నేటి సమాజంలో నిత్యావసర సరుకులు,సరైన వైద్యం,సరైన విద్య లేక అధిక ఫీజుల భారం,కుటుంబాన్ని మోయలేని పరిస్థితుల్లో మార్కెట్లో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని చూస్తుండటంతో కుటుంబాన్ని పోషించుకోలేని పరిస్థితి, ప్రైవేట్ హాస్పిటల్లో చాలీచాలని జీతాలతో వైద్యం చేపించుకోలేని పరిస్థితుల్లో అప్పులపాలు అవుతున్నారు. వేతనాలు పెరగక సతమతమవుతూ అనేక ఇబ్బందులు పడుతున్న కార్మికులకు అండగా ప్రభుత్వం నిలవాలని కోరుకుంటున్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో సకల జనుల సమ్మెలో అన్ని రంగాల కార్మికులు క్రియాశీల పాత్ర పోషించారు.కరోనా కష్ట కాలంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బొగ్గు రవాణాలో,ఉత్పత్తిలో వెలుతురులు నింపిన ఘనత ప్రవేట్ కార్మికులదే,తెలంగాణ వస్తే ప్రవేట్ కార్మిక వ్యవస్థ లేకుండా రద్దు చేస్తానన్న గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిండు అసెంబ్లీ వేదికగా కాంట్రాక్ట్ కార్మికులకు లేరని ఒకవేళ ఉన్నా వాళ్ళందరికీ 26 వేల వేతనాలు ఇస్తున్నామని,గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కంకణాలు,గొప్పలు చెప్పుకోవడం తప్ప చేసింది శూన్యం కార్మికులను పట్టించుకున్న పోలేదని,ఓబి కంపెనీలతో పోలీస్ వ్యవస్థని,తమ చెప్పుచేతల్లో పెట్టుకొని కార్మికులకు పదేండ్లు అన్యాయం చేసి అనేక అరాచకాలు సృష్టించారు.కార్మికులను పట్టించుకొని గత ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తూ ఎన్నికల్లో కాంగ్రెస్ పక్షాన నిలిచి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో కార్మికులు కీలక పాత్ర పోషించారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండున్నర సంవత్సరాల కాలంలోనే కార్మికులకు అండగా నిలవాలని వారి సంక్షేమాన్ని కోరుతూ సింగరేణి లాభాల వాటాలో హక్కు కల్పిస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రి శ్రీదర్ బాబు,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ల చొరవతో మొదటి సంవత్సరానికి 5000 గా రెండవ సంవత్సరానికి 5500 గా ప్రకటించి ఇవ్వడం జరిగింది.పొరుగు చిన్న రాష్ట్రాల్లో అమలవుతున్న కోల్ ఇండియా వేతనాలు తెలంగాణలో సింగరేణిలో అధిక శాతం వాట కలిగి ఉన్న తెలంగాణ రాష్ట్రంలో కోల్ ఇండియా వేతనాలు అమలు చేయాలని వేడుకుంటున్నారు.పొరుగు చిన్న రాష్ట్రాల్లో అదే కంపెనీలు అవే వాహనాలు అదే పని అయినా ఎక్కువ వేతనాలు,తెలంగాణలో మాత్రం భిన్నంగా అవే పనులు అవే వాహనాలు నడుపుతున్న తెలంగాణ ఓబి కాంట్రాక్ట్ కార్మికులకు వేలల్లో జీతాలు ఎందుకని ఒక్కసారి ప్రభుత్వం ఆలోచన చేయాలని కార్మికులు ప్రభుత్వాలను ప్రశ్నిస్తూనే ఉన్నారు.ఇప్పటికైనా ప్రజా పాలనలో ప్రజా పాలన ధ్యేయంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్త ఓబీ కార్మికులు కోల్ ఇండియా వేతనాలతో పాటు ఉద్యోగ,ఆరోగ్య భద్రత కల్పించాలని కోరుకుంటున్నారు.ఇప్పటి వరకు ప్రైవేట్ కార్మికుల పక్షాన నిలిచిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక మంత్రులకు స్థానిక ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలుపుతూ కార్మికుల పక్షాన నిలవాలని వేడుకుంటున్నారు.

# తెలుగులో తొలి ఎఐ చిత్రం... అంబ ద రివెంజ్

తెలుగు సినీ పరిశ్రమలో సరికొత్త అధ్యాయానికి నాంది పలికే విధంగా.. కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో రూపొందుతున్న తొలి ఫీచర్ ఫిల్మ్ 'అంబ' ద రివెంజ్' ప్రేక్షకుల ముందుకు రానుంది. సాంకేతిక విప్లవాన్ని తెరపైకి తీసుకువస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. హనుమాన్ విజయోత్సవం సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ పోస్టర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ చిత్రాన్ని నిర్మాత శ్రీకాంత్ రెడ్డి కుందూరు నిర్మిస్తుండగా.. రాణి మాడిసన్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇక జయవర్ధన్ మాడి క్రియేటివ్ డైరెక్టర్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. శ్రీ లలితకళా ఫిలిమ్స్, నక్క తోక ఫిల్మ్స్ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. పౌరాణిక ఇతిహాసమైన మహాభారతంలోని శక్తివంతమైన పాత్ర అంబ కథను ఆధారంగా తీసుకుని ఈ చిత్రాన్ని వినూత్నంగా తెరకెక్కిస్తున్నారు. ఆధునిక సాంకేతికతతో పాటు ఏఐ టూల్స్ వినియోగంతో విజువల్స్, పాత్రల రూపకల్పన, కథన నిర్మాణం వంటి అంశాలను కొత్త శైలిలో ఆవిష్కరించనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది.

---





## రామాయణ టీజర్ విడుదల

రణ్‌బీర్ కపూర్ ప్రధాన పాత్రలో నితీశ్ తివారీ దర్శకత్వంలో రానున్న సినిమా 'రామాయణ' ఇప్పుడు ఆసక్తి రేకెత్తిస్తోంది. హనుమాన్ జయంతి సందర్భంగా ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేశారు. రాముడి పాత్రలో రణ్‌బీర్ ఆకట్టుకుంటున్నారు. వీఎఫ్‌ఎక్స్ ఈ టీజర్‌కు హైలైట్ గా నిలిచాయి. సుమారు రూ.4000కోట్లతో ఈ ప్రాజెక్ట్ రూపొందుతోంది. మొదటి భాగం దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రభాస్ ఆదిపురుష్ అంతగా ఆకట్టుకోలేక పోయిన తరవాత వస్తున్న ఈ సినిమాపై భారీగా అంచనాలు ఉన్నాయి. సీతగా సాయిపల్లవి నటిస్తుండగా, రావణుడిగా యశ్ నటిస్తున్నారు. 'రామాయణ' ప్రాజెక్ట్‌లో భాగం కావడంపై నటుడు రణ్‌బీర్ కపూర్ మీడియా మీట్‌లో మాట్లాడారు. ఇలాంటి అద్భుతమైన చిత్రాల్లో నటించాలని తాను అనుకున్నానని.. తన కల నెరవేరిందన్నారు. 2000లో విజువల్ ఆర్ట్స్‌కు సంబంధించి విదేశాల్లో శిక్షణ తీసుకున్నా. ఓసారి నా మిత్రుడు.. నువ్వు ఏం కావాలనుకుంటున్నావు? అమెరికాలోనే స్థిరపడి వర్క్ చేయాలనుకుంటున్నావా? అని అడిగాడు. మా సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే సినిమాతో అమెరికా వస్తా అని బదులిచ్చా. ఈ సినిమాతో నా కల నెరవేరిందని రణ్‌బీర్ అన్నారు. ఇందులో నటించేందుకు మొదట తాను ఆసక్తి చూపించలేదన్నారు. తండ్రి అయ్యాక తన ఆలోచనా విధానంలో మార్పు వచ్చిందన్నారు. భయాన్ని వదిలి ధైర్యంగా ఈ సినిమాలో నటించేందుకు ముందుకొచ్చానని తెలిపారు. దీపావళి కానుకగా 'రామాయణ' తొలి భాగం ప్రేక్షకుల ముందుకురానుంది.

# రణబాలిలో ఇంటెన్స్ లుక్‌లో విజయ్

విజయ్ దేవరకొండ హీరోగా, రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పీరియడ్ యాక్షన్ డ్రామా 'రణబాలి'. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ అనంతపురంలో శరవేగంగా జరుగుతోంది. అయితే, తాజాగా ఈ షూటింగ్ స్పాట్ నుండి ఒక వీడియో లీక్ అయింది. ఇందులో విజయ్ దేవరకొండ మునుపెన్నడూ చూడని విధంగా చాలా ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్నాడు. లీకైన ఫుటేజీలో విజయ్ ఉగ్రరూపంతో కనిపిస్తున్నాడు. ముఖ్యంగా ఆయన డైలాగ్ డెలివరీ వాయిస్ మోడ్యులేషన్ పీక్స్‌లో ఉందనే చెప్పాలి. ఊర మాస్ డైలాగులు థియేటర్లలో విజిల్స్ వేయించడం ఖాయమనిపిస్తోంది. ఈ లీక్డ్ వీడియో చూస్తుంటే.. పవర్ ఫుల్ యాక్షన్స్ సీక్వెన్స్ తెరకెక్కిస్తున్నట్టుగా అనిపిస్తోంది. ఈ సినిమాలో విజయ్ బాడీ లాంగ్వేజ్, ఆ యాస ఆయన కెరీర్‌లోనే అత్యుత్తమంగా నిలుస్తాయని ఫ్యాన్స్ భావిస్తున్నారు. 'ట్యాక్సీవాలా' తర్వాత విజయ్-రాహుల్ సంకృత్యన్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది. పైగా ఇందులో రష్మిక మందన్న కథానాయికగా నటిస్తుండటంతో అంచనాలు ఆకాశాన్నంటాయి. అయితే, లీకైన వీడియో చూసి ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నప్పటికీ, చిత్ర బృందం మాత్రం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ మధ్య వస్తున్న సినిమాలన్నీ కూడా ఇలాంటి లీకుల బారిన పడుతున్నాయి. మేకర్స్ ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న లీకుల బెడద తప్పడం లేదు. కానీ, రణబాలి లీక్ మాత్రం.. ఈసారి రౌడీ హీరో రష్మికతో కలిసి బి÷-గగెస్ట్ బ్లాక్‌బస్టర్‌ను కొట్టడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.



# డెకాయిట్ మూవీపై ప్రేక్షకుల్లో ఆసక్తి

## అడవి శేష్‌కు జోడీగా మృణాల్ ఠాకూర్

టాలీవుడ్ యంగ్ హీరో అడివి శేష్ నటిస్తున్న తాజా చిత్రం 'డెకాయిట్' ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. షనీల్ డియో దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా రివెంజ్ డ్రామా, రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ మేళవింపుగా రూపొందుతోంది. కథ, ట్రీట్‌మెంట్ పరంగా కొత్తదనం చూపించే ప్రయత్నం చేస్తున్నట్లు చిత్రబృందం చెబుతోంది. ఈ చిత్రంలో శేష్‌కు జోడీగా మృణాల్ ఠాకూర్ నటించడం మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్ సినిమాపై మంచి బజ్‌ను సృష్టించాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఇక తాజాగా సినిమా ప్రమోషన్లలో భాగంగా అడివి శేష్ అభిమానులతో సోషల్ మీడియా ద్వారా ముచ్చటిస్తూ కీలక ప్రకటన చేశాడు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'డెకాయిట్' ట్రైలర్‌ను ఏప్రిల్ 4న విడుదల చేయనున్నట్లు ప్రకటించాడు. ఈ ట్రైలర్‌తో సినిమాపై ఉన్న అంచనాలు మరింత పెరుగుతాయని మేకర్స్ ధీమాగా ఉన్నారు. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తుండగా, సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో ఈ ప్రాజెక్ట్ రూపొందుతోంది. తెలుగుతో పాటు హిందీలో కూడా ఈ సినిమాను విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్, బాలీవుడ్ దర్శకుడు-నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్రల్లో కనిపించనుండటం విశేషం. వారి పాత్రలు కథకు బలాన్ని అందించనున్నాయని టాక్ వినిపిస్తోంది. సంగీతాన్ని భీమ్స్ సిసిరోలియో అందిస్తుండగా, టెక్నికల్‌గా కూడా సినిమా ఉన్నత స్థాయిలో ఉండబోతోందని చిత్ర యూనిట్ చెబుతోంది. అడివి శేష్ తన కెరీర్‌లో ఎప్పుడూ కంటెంట్ ఆధారిత సినిమాలతోనే గుర్తింపు పొందాడు. ఇప్పుడు 'డెకాయిట్'తో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకుంటాడా అన్న ఆసక్తి నెలకొంది. మొత్తానికి ట్రైలర్ రిలీజ్‌తో 'డెకాయిట్'పై ఉన్న హైప్ మరింత పెరగడం ఖాయం.




# కేరళ గడ్డపై గాన గంధర్వుడు.. పాలక్కాడ్‌లో ఎస్పీబీ విగ్రహావిష్కరణ

గాన గంధర్వుడు, దివంగత ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కీర్తి కిరీటంలో మరో కలికితురాయి చేరింది. సంగీతానికి భాషతో సంబంధం లేదని నిరూపిస్తూ, కేరళ గడ్డపై ఆయన భారీ విగ్రహం కొలువుదీరింది. పాలక్కాడ్‌లోని వీటీ భట్ట తిరిప్పాడ్ కల్చరల్ సెంటర్‌లో ఎస్పీబీ 10 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆయన కుటుంబ సభ్యులు, ప్రముఖులు, అభిమానుల సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ బాలు కుమారుడు ఎస్పీ చరణ్, ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, గాయకులు మనో, చిత్ర, హరిహరన్, సుజాత మోహన్, విజయ్ ఏసుదాస్ సహా పలువురు సినీ సంగీత ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా 'సంగీత మేఘం' పేరిట ఓ ప్రత్యేక సంగీత కార్యక్రమాన్ని నిర్వహించి, తమ గానంతో బాలుకు స్వర నివాళి అర్పించారు. ప్రముఖ శిల్పి ఉన్ని కణయ్ ఈ విగ్రహాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దారు. గతంలో హైదరాబాద్‌లో ఎస్పీబీ విగ్రహ ఏర్పాటు విషయంలో ప్రాంతీయ వాదాలతో వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. అయితే, తెలుగు రాష్ట్రాలకు భిన్నంగా పరాయి రాష్ట్రమైన కేరళలో ఎలాంటి వివాదాలకు తావులేకుండా బాలు విగ్రహాన్ని ప్రతిష్టించడం ఆయన కీర్తికి దక్కిన నిజమైన గౌరవమని సంగీత ప్రియులు అభిప్రాయపడుతున్నారు. కళాకారుడికి హద్దులుండవని కేరళ ప్రజలు చాటి చెప్పారని




ప్రశంసిస్తున్నారు. 16 భాషల్లో 40 వేలకు పైగా పాటలు పాడి గిన్నిస్ రికార్డు సృష్టించిన ఎస్పీబీ... నటుడిగా, సంగీత దర్శకుడిగా, డబ్బింగ్ ఆర్టిస్టుగా బహుముఖ ప్రజ్ఞ కనబరిచారు. 2020లో కరోనాతో ఆయన కన్నుమూసినప్పటికీ, తన గానంతో సంగీత ప్రియుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. కేరళలో ఈ విగ్రహావిష్కరణ ఆయన అజరామరమైన కీర్తికి నిదర్శనంగా నిలుస్తుంది.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com